E69 NEWS
# తెలుగు గళం
సామాన్యుల గుండె చప్పుడు    జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
E69 NEWS ,తెలుగుగళం దినపత్రికలో
పని చేయుటకు నియోజకవర్గాలవారీగా
విలేకరులు కావలెను వాట్సాప్ నెం:
9959812941-9949356387

PUBLISHED: TELANGANA సంపుటి : 01 సంచిక : 134 మంగళవారం, ఏప్రిల్ 21, 2026 ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ పేజీలు: 08 వెల :05/-

# కల్వకుంట్ల కుటుంబానికి కాలం చెల్లింది

## - వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా దక్కదు

● వచ్చే ఎన్నికల్లో రా...తేల్చుకుందాం ● కాళేశ్వరంలో లక్షకోట్లు మింగారు ● రైతు సంక్షేమం కాంగ్రెస్ విధానం ● రెండోవిడత రైతు భరోసా నిధులను విడుదల ● 2034 వరకు మళ్లీ కాంగ్రెస్‌దే అధికారం ● 2029లో నువ్వో.. నేనో తేల్చుకుందాం ● మహేశ్ గౌడ్, నా జోడీతో మళ్లీ అధికారం దక్కించుకుంటాం ● నస్తూర్‌పల్లిలో బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి,ఏప్రిల్ 20** తెలంగాణ రాజకీయాల్లో మాటల యుద్ధం ముదిరి పాకాన పడింది. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ చేసిన విమర్శలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి వస్తానని భ్రమపడుతున్నారని, కానీ తెలంగాణలో ఆ కుటుంబం శకం శాశ్వతంగా ముగిసిపోయిందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. గత పదేళ్లలో బీఆర్‌ఎస్ చేసిన అవినీతి, అరాచక పాలనను ప్రజలు మర్చిపోలేదని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ఎలాగైతే తిరస్కరించారో, 2029 ఎన్నికల్లోనూ అదే ఫలితం పునరావృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. పెద్ద పెద్ద ప్రాజెక్టులు కట్టి రైతులకు నీరిచ్చింది కాంగ్రెస్ పార్టీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర ఇచ్చే చట్టాన్ని తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ప్రజాపాలనలో రైతు ఉత్సవాల పేరుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్‌పల్లిలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం పాల్గొన్నారు. సభావేదిక పైనుంచి రెండోవిడత రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన తొలిపార్టీ కాంగ్రెస్ అని అన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఏడాదిలోపే చేసి చూపించాం. 25.35 లక్షల మంది రైతుల ఖాతాల్లో రుణమాఫీ కింద రూ.22 వేల కోట్లు వేశాం. గత విడతలో రైతుభరోసా కింద 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు వేశాం. ఇవాళ రెండో విడతగా రూ.5,700 కోట్లకుపైగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. మిగతా రూ.3,300 మిగతా2లో...

## మేం అధికారంలోకి రాగానే.. హైడ్రాను పీకి చెరువులో పడేస్తాం..

● తెలంగాణ పునర్నిర్మాణానికి మరో యజ్ఞం ● రెండేండ్లలో అన్ని రంగాల్లో అధ్వానం ● బీఆర్‌ఎస్‌లో చేరిన జీవన్‌రెడ్డి ● పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియామకం ● జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభ నుంచే యుద్ధం : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్




**జగిత్యాల,ఏప్రిల్ 20 :** గ్రామ పంచాయతీలను నాశనం పట్టించారని.. మున్సి పాలిటీలను మురికి కూపం పట్టించారని కాంగ్రెస్ పాలనపై బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. మరి ఏం సక్కగుందని ప్రశ్నిం చారు. అందుకే కాంగ్రెస్ పోవాలి.. బీఆర్‌ఎస్ రావాలి అని జీవన్ రెడ్డి వంటి సీనియర్ నాయ కులు అంటున్నారని తెలిపారు. వాళ్ల నోటి నుంచి వట్టిగానే ఆ మాట వస్తదా.. బాధ్యత లేకుండానే వస్తదా అని ప్రశ్నించారు. ఏం చూసినా సక్కగా లేకపోతే.. పొద్దున లేస్తే దోపిడి తప్ప ఇంకోటి లేకపోతే ఎందుకు ఈ పరిస్థితి వస్తుందని అడిగారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నాశనం.. ఉద్యోగస్తులు ఆగం.. రిటైర్డ్ ఉద్యోగస్తులు ఆగం.. విద్యార్థుల జీవితం ఆగం.. ఆటో కార్మికుల జీవితాలు ఆగం.. ఎవరు సక్కగు న్నరు అని కేసీఆర్ అడిగారు. సంతృప్తిగా ఎవరు న్నారని అన్నారు. ఈ అందానికి బోడి ముండ హైడ్రాను తీసుకొచ్చారని ఎద్దేవా చేశారు. హైద రాబాద్‌లో హైడ్రా ఉందని.. నిజామా బాద్‌కు నిడ్రా తీసుకొస్తామని పీసీసీ ప్రెసిడెంట్ ఒకరు చెబుతున్నారని మండిపడ్డారు.

మిగతా2లో...



## ‘హర్మూజ్’లో భారత నౌకలకు ఇండియన్ నేవీ అడ్వయిజరీ



**ఇరాన్,ఏప్రిల్ 20 :**హర్మూజ్ జలసంధిలో భారత జెండాతో ప్రయాణిస్తున్న రెండు నౌకలపై ఇరాన్ బలగాలు ఇటీవల కాల్పులు జరిపాయి. ఈ నేపథ్యంలో భారత జెండా కలిగిన నౌకలకు మన నౌకాదళం అడ్వయిజరీ జారీ చేసిందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

మిగతా2లో...

# ప్రజలకు సేవచేయడమే బాబు తపన

● కొడుకు అయినందుకు గర్విస్తున్నా... ● ఎక్స్ వేదికగా లోకేశ్ వెల్లడి

● టిడిపి కార్యాలయంలో ఘనంగా వేడుకలు



**అమరావతి,ఏప్రిల్ 20 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఆయన కుమారుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.సోమవారం తన ఎక్స్ ఖాతాలో ఎమోషనల్ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ’గౌరవనీయులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి మిగతా2లో...

# కాళేశ్వరం పేరుతో కెసిఆర్ భారీ అవినీతి

● కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఏమైంది? ● కేంద్రానికి సీఎం రేవంత్‌రెడ్డి సూటిప్రశ్న ● సీబీఐ విచారణకు ఆదేశించకపోతే ఆందోళన ప్రారంభిస్తాం ● ఆ భయంతోనే ఢిల్లీకి హరీశ్‌రావు పరుగు ● బ్యారేజీల పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నాం ● ప్రాణహిత-చేవేళ్ల పూర్తిచేస్తాం

● మేడిగడ్డ బ్యారేజీని సందర్శించిన సీఎం..అధికారులతో సమీక్ష



**కాళేశ్వరం,ఏప్రిల్ 20 :** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణకు రాష్ట్ర శాసనసభ తీర్మానం చేసి పంపినా, కేంద్రప్రభుత్వం స్పందించడంలేదని సీఎం ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్రం తక్షణం సీబీఐ విచారణకు ఆదేశించకపోతే కాళేశ్వరం నుంచే ఆందోళన ప్రారంభి స్తామని హెచ్చరిం చారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మేడిగడ్డ బ్యారేజిని ఆయన సందర్శించారు. అంతకుముందు కాళేశ్వరం దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహిం చారు. రూ.198 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మేడిగడ్డ బ్యారేజిను సందర్శించిన నేపథ్యంలో నేషనల్ డ్యాం సేఫ్టీ ఏజెన్సీ, తదితర కేంద్ర ఏజెన్సీ ప్రతిని ధుల సమక్షంలో ప్రాజెక్టులో మిగతా2లో...



## దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

● అధ్యక్షుడు లీజె మ్యూంగ్‌తో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 20 :**భారత్, దక్షిణ కొరియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మూడు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చారు. ఇరు దేశాల మధ్య సోమవారం పలు ఒప్పందాలు కుదిరాయి. అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో మిగతా2లో...




## కావాలనే రేవంత్ సభకు పోటీ

- జగిత్యాల సభపై మండిపడ్డ పిసిసి చీఫ్

## తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేశారు





## సిఎం రేవంత్‌తో నార్వే బృందం భేటీ

తెలంగాణ అభివృద్ధి, పెటటుబడులు తదితర పలు అంశాలు ప్రస్తావన 2లో

## జమ్ముకాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

- బస్సు బోల్తాపడి 15మంది మృతి



**శ్రీనగర్,ఏప్రిల్ 20 :** జమ్మూ కాశ్మీర్ కాగోర్ట్ సమీపంలోని రామ్‌నగర్- ఉదంపూర్ జాతీయ రహదారిపై బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 15 మంది ప్రయాణికులు మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను

మిగతా2లో...

# కాళేశ్వరం పేరుతో కెసిఆర్ భారీ అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన లోపాలను సాంకేతికంగా విశ్లేషించారు. ఈ సందర్భంగా అంబటిపల్లిలోని ఎల్అండ్టీ గెస్ట్ హౌజ్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లా డారు. కాళేశ్వరం అవినీతిపై ప్రధాన నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్‌షా బీఆర్ఎస్ ప్రభుత్వానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎంగా మారిందని అనేక మార్లు మాట్లాడారని గుర్తుచేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాళేశ్వరం అవినీతిపై మాట్లాడుతూ విచారణ బాధ్యతల్ని సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో కేసీఆర్, హరీశ్‌రావులను జైల్లో పెడతామని ప్రగల్భాలు పలికారని చెప్పారు. ఈ క్రమంలో కాళేశ్వరం అవినీతిపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన 624 పేజీల నివేదికను శాసనసభ పూర్తిస్థాయిలో చర్చించి, సీబీఐ విచారణకు లేఖ రాసిందని తెలిపారు. ఆ లేఖ రాసి 9 నెలలు గడిచినా, ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశించలేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు కాళేశ్వరం అవినీతిపై జడ్జిమెంట్ రిజర్వు చేసి, ఈ నెల 22వ తేదీన తీర్పు ఇవ్వనుందనీ, దానితో హడావిడిగా హరీశ్‌రావు, వినోద్‌కుమార్ ఢిల్లీకి పరిగెత్తారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సీబీఐ విచారణ చేపట్టకుంటే ఆందోళనకు దిగుతామని కేంద్రానికి లేఖ పంపిన నేపథ్యంలో, కేంద్రప్రభుత్వం ఎక్కడ విచారణకు ఆదేశిస్తుందోననే భయంతోనే హరీశ్‌రావు ఢిల్లీకి వెళ్లారని వివరించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులను అడ్డుపెట్టుకుని విచారణ నుంచి తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ నేతలతో కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారని చెప్పారు. రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి ఎన్నిసార్లు లేఖలు రాసినా, సీబీఐ విచారణపై స్పందించట్లేదన్నారు. గోదావరి జలాలను తెలంగాణ జిల్లాలకు తీసుకొచ్చి సస్యశామలం చేసేందుకు 1975లో ఆనాటి సీఎం జలగం వెంగళరావు, నాటి మహారాష్ట్ర సీఎం ఎస్‌బీ చౌహాన్‌లతో ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ప్రాణహిత చెవేళ్ల ప్రాజెక్టును రూ.35,800 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించారని గుర్తుచేశారు. రూ.11,750 కోట్లు ఖర్చు చేశాక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందనీ, ఆ తర్వాత ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ ఊరు, పేరు మార్చి అంచనా వ్యయాలను పెంచి తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాజెక్టును కాళేశ్వరం వద్దకు తీసుకొచ్చారని చెప్పారు. ఈ క్రమంలో అతి తెలివి తేటలకు పోయి బీఆర్ఎస్ నేతలు సమీపంలోనే బహిరంగసభ ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. జీవన్‌రెడ్డి చేరిండు... జీవన్‌టోన్ దొరికిందనీ, కండలు పెరుగుతా యని భావించిన బీఆర్ఎస్ నేతలు ఆకస్మికంగా ఢిల్లీకి ఎందుకు పరుగులు పెట్టారని ప్రశ్నిం చారు. బీజేపీ నేతల కాళ్లు మొక్కి విచారణ నుంచి తప్పించుకోవడానికే హరీశ్‌రావు ఢిల్లీకి పోయారని ఎద్దేవా చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద బీఆర్ఎస్ ఆపిన ప్రాజెక్టును పూర్తిచేసి ప్రాణహిత నుంచి చేవేళ్లకు గోదావరి జలాలను తీసుకొస్తామన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును హరీశ్‌రావు నిక్కరు తొడుక్కోక ముందే కాంగ్రెస్ ప్రారంభిం చిందన్నారు. సమావేశంలో నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఐటీ పరిశ్రమశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ తదితరులు పాల్గొన్నారు. **కాళేశ్వర క్షేత్ర పునర్నిర్మాణం..** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానాన్ని అత్యద్భుత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేసింది. సోమవారం క్షేత్ర పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రూ.198 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఆలయ పునరాభివృద్ధి పనులకు, అలాగే రూ.3.70 కోట్లతో నిర్మించనున్న నూతన బస్టాండ్ భవనానికి భూమిపూజ చేసి శిలాఫలకాలను

# కల్వకుంట్ల కుటుంబానికి కాలం చెల్లింది

(మొదటి పేజీ తరువాయి)

కోట్లు వచ్చే నెలలో రైతుల ఖాతాల్లో వేస్తాం. రాష్ట్రంలో 3.5 కోట్ల మంది పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం. పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన గతంలో ఎవరికైనా వచ్చిందా? అన్నారు. గతంలో వైఎస్ఆర్-డి.శ్రీనివాస్ జోడీ కాంగ్రెస్‌ను వరుసగా ఎలా గెలిపించిందో, ఇప్పుడు తాను, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కలిసి రెండోసారి కాంగ్రెస్‌ను విజయతీరాలకు చేరుస్తామని ఆయన శపథం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే సుప్రీం అని, వారిచ్చిన తీర్పును గౌరవించకుండా కేసీఆర్ ఇంకా అహంకారంతో మాట్లాడటం ఆయన భ్రమలకు నిదర్శనమని రేవంత్ మండిపడ్డారు. కేసీఆర్ వ్యాఖ్యలు 'చిల్లర మాటలు' అంటూ కొట్టిపారేసిన సీఎం, రాష్ట్ర ప్రజలు కల్వకుంట్ల కుటుంబాన్ని ఎప్పటికీ క్షమించరని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే తమను మళ్లీ గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిందని, ఇకపై తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ హవా మాత్రమే కొనసాగుతుందని రేవంత్ రెడ్డి కార్యకర్తల సాక్షిగా ప్రకటించారు. విపక్షాల విమర్శలకు తాము చేసే అభివృద్ధే సమాధానం చెబుతుందని, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. రైతు భరోసా రెండో విడత నిధులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. 40 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇస్తున్నామని స్పష్టం చేశారు. రైతు సంక్షేమం.. కాంగ్రెస్ నినాదమే కాదు, విధానమని ఉద్ఘాటించారు. పంటలకు గిట్టుబాటు ధర తీసుకొచ్చిందే కాంగ్రెస్ అని వ్యాఖ్యానించారు. వరికి రూ.500 బోనస్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని నొక్కిచెప్పారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా కూడా ఊడగొడతామని హెచ్చరించారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్లు ముంచారని ఆగ్రహించారు. కేసీఆర్‌కు ఉరి వేసినా తప్పులేదని హెచ్చరించారు. వరుస ఎన్నికల విజయంతో ఆయనకు ఘోరీ కట్టామని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో తేల్చుకుందాం.. దమ్ముంటే రావాలని సవాల్ విసిరారు. ప్రజాపాలనో.. పాపాల భైరవుడో తేల్చుకుందామని వార్నింగ్ ఇచ్చారు. బీఆర్ఎస్ ఘోరీపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. 2034 వరకు కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తల సాక్షిగా ఇదే తన సవాల్ అని పేర్కొన్నారు. ప్రజాపాలన ఎందుకు పోవాలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. పేదలకు సన్నబియ్యం ఇస్తున్నందుకు ప్రజాపాలన పోవాలా? అని నిలదీశారు. కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇచ్చారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ హయాంలో రూ.20 లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ 20 వేల ఇళ్లు కూడా ఎందుకు కట్టలేదని నిలదీశారు. 4.5 లక్షల ఇళ్లు ఇచ్చినందుకు ప్రజాపాలన పోవాలా? అని ప్రశ్నించారు. జీవన్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వనందుకు ప్రజాపాలన పోవాలా? అని నిలదీశారు. ప్రజాపాలన పోవాలి.. పాపాల భైరవుడు రావాలని జీవన్‌రెడ్డి అంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజలు గడీల పాలన పోవాలనే కాంగ్రెస్ పాలన తెచ్చుకున్నారని ప్రస్తావించారు. జీవన్‌రెడ్డి మాజీ సీఎం ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి నాదెండ్లతో జతకట్టారని విమర్శించారు. జగిత్యాల కాంగ్రెస్ కార్యకర్తలు జీవన్‌రెడ్డిని పల్లకీపై మోశారని ప్రస్తావించారు. తమ ప్రభుత్వం గడీలకు ఊడిగం చేయాలా? అని ప్రశ్నించారు. గతంలో ఆడబిడ్డలు బతుకమ్మ చీరలు కట్టి పండుగ చేసుకున్నారా? అని నిలదీశారు. కేసీఆర్ హయాంలో పేదలకు సన్నబియ్యం ఇవ్వాలని ఎప్పుడైనా ఆలోచించారా..? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. వాస్తు బాగా లేదని బాగున్న సచివాలయం కూల్చి కొత్తగా కట్టుకున్నారు. బిడ్డ, కొడుకు, తండ్రి ఇలా తలో ఫామ్‌హౌస్ కట్టుకున్నారు. పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలనే ఆలోచన ఏనాడైనా వచ్చిందా? పేదలు.. దొరల గడీల ముందు ఊడిగం చేస్తూ అలాగే ఉండాలని భావించారు. పేదలు కట్టుకోవడానికి పనికిరాని బతుకమ్మ చీరలు పంచారు. వేములవాడకు రూ.100 కోట్లు ఇస్తానని ప్రకటించి.. పదేళ్లలో ఒక్క రూపాయి ఇవ్వలేదు. కేసీఆర్.. నీ ప్రతిపక్ష హోదా ఊడగొట్టకపోతే నా పేరు మార్చుకుంటా. కార్యకర్తల సాక్షిగా ఇదే నా సవాల్. 2029లో నువ్వో.. నేనో తేల్చుకుందాం' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేశారు

**● ప్రజల ఆశలపై మట్టి కొట్టారు ● అవినీతి అక్రమాలతో నట్టేట ముంచారు ● హరీష్ రావు విమర్శలపై మండిపడ్డ మంత్రి తుమ్మల**

**ఖమ్మం,ఏప్రిల్ 20 :** గత పది సంవత్సరాలు ప్రజలు తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆశలపై మట్టి కొట్టి మన్ను పోశారని బిఆర్ఎస్‌పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. రాజకీయ పార్టీలను మోసం చేసి, ప్రజలను వంచించి, వ్యవస్థలను దోచుకున్నారని విమర్శించారు. అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారని మండిపడ్డారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీశ్ రావుపై మంత్రి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీల విలువలను కాదని, పూర్వీకుల మాట పక్కన పెట్టి అహంకారంతో, దౌర్జన్యంతో పాలన చేశారని మంత్రి అన్నారు. ఒక్కొక్కరిపై వందల కేసులు పెట్టి, కబ్జా కోరులు కబ్జా చేసిన స్థలంలో మీటింగ్ పెట్టి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని తుమ్మల వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌లో కాలేశ్వరరావు అనే హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారం లో ఉందని, ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో మాజీ మంత్రి మాట్లాడుతున్నారని విమర్శించారు. టీఆర్ఎస్‌లో గతంలో జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న అవమానాలతో ఆయన మానసిక స్థితి సరిగా లేదన్నారు. హరీశ్ రావు మానసిక వేధనతో బాధపడుతున్నారని, అది దౌర్భాగ్యమో లేక మరేదైనా కావచ్చని మంత్రి అన్నారు. ఆయనకు ఒక్కటే పని.. ఎక్కడికి వెళ్లినా ఒకే ఆవు కథ, ఒకే రికార్డింగ్ క్యాసెట్ వినిపించడమని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పదవి పోయిన బాధలో, అస్తిత్వంతో టీఆర్ఎస్ నాయకులు ఇతర పార్టీలను విమర్శిస్తున్నారని తుమ్మల తెలిపారు. 'మీ అహంకారంతో రాష్ట్రంలో వ్యవస్థలను సర్వనాశనం చేశారు. మీరు, మీ కుటుంబం, మీ తాబేదారులు రాష్ట్రాన్ని దోచుకున్నారు' అని ఆరోపించారు. ప్రజలు అధికారానికి దూరం పెట్టినా బీఆర్ఎస్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు. సీతారామ సాగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ లేదన్నారు. 'సీతారామ నా రాజకీయ ఆకాంక్ష.. నా జీవిత లక్ష్యం' అని స్పష్టం చేశారు. పూజ్యులు రాజశేఖర్ రెడ్డి దుమ్ముగూడెం పేరుతో పనులు చేపట్టారని.. ఆయన మరణానంతరం ఆగిపోయిందని చెప్పారు. కేంద్రం, సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా రూ.8 వేల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. బ్యాలెన్స్ రిజర్వాయర్ ఉండాలంటే కాదని.. గోదావరినే రిజర్వాయర్‌గా చూపించారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ చేపట్టిన ప్రాజెక్ట్ డిజైన్ లోపభూయిష్టంతో, కమీషన్ల కోసం అవసరమైన పనులు మాత్రమే చేపట్టారని మంత్రి విమర్శించారు. తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వంద కోట్లతో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌లో నింపామన్నారు. సత్తుపల్లి టన్నెల్‌కు రేవంత్ రెడ్డి రూ.1500 కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. కనీసం హెడ్ వర్క్స్ లిఫ్ట్ కూడా బీఆర్ఎస్ పూర్తి చేయలేకపోయిందని.. వారి నిర్వాకంతో జూలూరుపాడు టన్నెల్‌కు ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకురావాల్సి వస్తోందని చెప్పారు. ఎన్నికల ముందు వందల పనులకు శంకుస్థాపన చేసి ప్రజలను మోసం చేశారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి పెద్ద మనస్సుతో ఆ పనులన్నీ పూర్తి చేయిస్తున్నారని వివరించారు. హరీశ్ హెల్త్ మినిస్టర్‌గా తన పోర్ట్‌ఫోలియోలో సీఎం రిలీఫ్ ఫండ్ దండుకున్నారని, చివరకు దళిత బంధు కూడా దోచుకున్నారని ఆరోపించారు.

# సిఎం రేవంత్‌తో నార్వే బృందం భేటీ



**హైదరాబాద్,ఏప్రిల్ 20:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నార్వే రాయబారి హెచ్.ఈ. మే-ఎలిన్ స్టెనర్ ప్రతినిధి బృందం కలిసింది. జూబ్లీ హిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలపింది. తెలంగాణ అభివృద్ధి, పెటుబడులు తదితర పలు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి.

# దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

ఇది కీలక ముందడుగు అని అన్నారు. భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలు కేవలం వాణిజ్యానికి మాత్రమే పరిమితం కాకుండా టెక్నాలజీ, రక్షణ, షిప్ బిల్డింగ్, ఎనర్జీ వంటి విభిన్న రంగాల్లో విస్తరిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. చిప్స్ నుంచి షిప్స్ వరకు, ట్యాలెంట్ నుంచి టెక్నాలజీ వరకు, ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి ఎనర్జీ వరకు.. ఇలా వివిధ రంగాల్లోని అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం చేసుకుంటున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సుమారు 27 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యాన్ని 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రధాని తెలిపారు. పలు కీలక ఒప్పందాలు కూడా కుదిరాయి. ముఖ్యంగా పారిశ్రామిక రంగం, టెక్నాలజీ, ఎనర్జీ, క్రిటికల్ మిన రల్స్ వంటి రంగాల్లో పరస్పరం సహకరించుకునేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. అలాగే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం రెండు దేశాలు కలిసి పనిచేస్తాయని మోదీ తెలిపారు.

# 'హర్మూజ్'లో భారత నౌకలకు ఇండియన్ నేవీ అడ్వయిజరీ

(మొదటి పేజీ తరువాయి)

లారక్ ఐలాండ్‌కు దూరంగా ఉండాలని, తమ నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాతే హర్మూజ్‌లో ప్రయాణించాలని నేవీ పేర్కొన్నది. ఆ జలసంధిని దాటేందుకు వేచి ఉన్న నౌకల భద్రతను నిర్ధారించేందుకే ఈ సూచనలని తెలిపింది. లారక్ ద్వీపం హర్మూజ్‌కు సమీపంలో ఉంటుందని చెప్పింది. యుద్ధం ప్రారంభమైన దగ్గరి నుంచి 11 నౌకలు ఈ జలమార్గాన్ని దాటాయి. ఈ జలసంధిని దాటిన చివరి ట్యాంకర్ దేశ్ గరిమ. అదేరోజు జగ్ అర్ణవ్, సన్మార్ హెరాల్డ్ ఈ మార్గంలో ప్రయాణిస్తుండగా.. ఇరాన్ బలగాలు కాల్పులు జరిపాయి. ఈ ఘటనను విదేశాంగశాఖ ఖండించిన సంగతి తెలిసిందే. భారత్‌లోని ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీని పిలిపించి ఈ ఘటనపై నిరసనను తెలియజేసింది. గతంలో తమ దేశానికి బయల్దేరిన అనేక నౌకల సురక్షిత ప్రయాణానికి ఇరాన్ సహకరించిందని ఈ సందర్భంగా గుర్తుచేసింది.

# ప్రజలకు సేవచేయడమే బాబు తపన

(మొదటి పేజీ తరువాయి)

పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన స్ఫూర్తిదాయకమైన నాయకుడు. ఆయనను 'నాన్న' అని పిలిచే అదృష్టం నాకు ఉందని అన్నారు. ఏళ్లు గడిచే కొద్దీ ప్రజాసేవపై చంద్రబాబు తపన మరింత బలపడుతోంది. అనుభవం, దూరదృష్టితో ముందుండి నడిపిస్తున్న తీరు ఆదర్శప్రాయం. కష్టసమయంలో పట్టుదల, ప్రజల పట్ల అంకితభావం మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. చంద్రబాబు ఎల్లప్పుడు ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నా' అని లోకేశ్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. కేక్ కటింగ్, అన్నదానం, రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా కూడా సీఎంకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో టీడీపీ శ్రేణులు వివిధ సేవా కార్యక్రమాలు, సంబరాలతో చంద్రబాబు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వర్ల రామయ్య, టీడీ జనార్దన్ కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం పుట్టినరోజు వేడుకల్లో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు 76 కేజీల కేక్ కట్ చేశారు. సీఎం చంద్రబాబుకు బర్త్డే విషెస్ తెలియజేస్తూ రెండు ప్రత్యేక పాటలను ఆవిష్కరించారు.

# మేం అధికారంలోకి రాగానే.. హైడ్రాను పీకి చెరువులో పడేస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

రేపు జగిత్యాలకు జిడ్రా అంటాడని సెటైర్ వేశారు. మీకేం కావాలి.. పేదోళ్ల కొంపలు కూల్చడమేనా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో మూడున్నర లక్షల మందికి ఎక్కడ ఉంటే అక్కడే పట్టాలిచ్చామని కేసీఆర్ గుర్తుచేశారు. కానీ ఇవాళ ఏం కూలగొడుతున్నారని మండిపడ్డారు. పిల్లలను పుస్తకాలు కూడా తీసుకోనివ్వరా.. అంత ఎగిర్తమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వచ్చేది ఖాయమని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి రోజుల్లోనే హైడ్రాను ఎత్తి అవతల పడేస్తామని హామీ ఇచ్చారు. మొదటి సంతకంతోనే హైడ్రాను తీసి చెరువులో పడేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 46వేల చెరువులు మంచిగా చేశామని.. కానీ ఒక్క గుడిసె కూడా కూలగొట్టలేదని స్పష్టం చేశారు. మూసీ అని గరీబోళ్లను ఏడిపిస్తున్నారని కేసీఆర్ మండిపడ్డారు. పొద్దున లేస్తే నిద్రపోకుండా, వారి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 వేల ఇళ్లు కూలగొడతామని అంటున్నారని.. అది ధర్మమేనా అని ప్రశ్నించారు. మూసీని మంచిగ చేయాల్సిందేనని.. కానీ ఇళ్లు కూలగొట్టుడు ఎందుకని నిలదీశారు. భూములు కబ్జా పెట్టే రియల్ ఎస్టేట్ దందా తప్ప అందులో ఏమీ లేదని అన్నారు. ఈజీగా చేయగలిగిన దాన్ని నాశనం పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఏది చూసినా కూడా ఒకరకమైన దోపిడీ, ఒకరకమైన గుండాగిరి, అరాచకంతో ముందుకెళ్తున్నారే తప్ప.. ప్రజా సంక్షేమాన్ని కాంక్షించి ఒక్క స్కీమ్ కూడా తీసుకురాలేదనిమండిపడ్డారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను పండబెట్టిండ్రని.. ఏం రోగమని కేసీఆర్ ప్రశ్నించారు.

# జమ్ముకాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య చికిత్స కోసం వారిని ఉదంపూర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందుకోగానే జిల్లా ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అతివేగం కారణంగా బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రత్యక్ష సాక్ష్యులు వెల్లడించారు. సోమవారం రామ్‌నగర్ నుంచి ఉదంపూర్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాద ఘటనపై ఉదంపూర్ జిల్లా ఉన్నతాధికారులతో స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. ఈ ప్రమాదంపై ఆయన ఆరా తీశారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. తీవ్రంగా గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం కోసం ఎయిర్ అంబులెన్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. మరోవైపు జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితులకు సాధ్యమైన మేరకు అన్ని సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు.

# కావాలనే రేవంత్ సభకు పోటీ

**హైదరాబాద్,ఏప్రిల్ 20 :** సీఎం రేవంత్ రెడ్డి రైతుసభకు పోటీగా కేసీఆర్ సభ పెట్టారని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. రేవంత్ సభ 20 రోజుల ముందే ఫిక్స్ అయిందని గుర్తు చేశారు. కేసీఆర్‌కి మాది కౌంటర్ ప్రోగ్రాం కాదని కుండబద్దలు కొట్టారు. ఆశల పల్లకిలో ఊరేగించడం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి అలవాటేనంటూ వ్యంగ్యంగా అన్నారు. జీవన్ రెడ్డికి కేసీఆర్ ఏం ఆశలు చూపించారో అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ అనే పులి ఫాం హౌస్‌కే పరిమితమైందని విమర్శించారు. పులి తిన్న ఆవుల గురించి బయటపెడతామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కేసీఆర్‌ను దగ్గర నుంచి చూస్తేనే జీవన్ రెడ్డికి ఆయన కథేమిటనేది అర్థమవుతుందన్నారు. జీవన్ రెడ్డి చేస్తున్న విమర్శలు ఆయన ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేసినప్పుడు కనిపించ లేదా? అని ఆయన్ని సూటిగా ప్రశ్నించారు. మేడిగడ్డలో కేసీఆర్ చేసిన మోసాలపై జీవన్ రెడ్డే తమకు పాఠాలు చెప్పారని ఈ సందర్భంగా టీ పీసీసీ చీఫ్ గుర్తు చేసుకున్నారు. అలాంటి జీవన్ రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి కోరస్ ఇస్తున్నాడని విమర్శించారు. గతంలో కేకే, డీఎస్ లాగే జీవన్ రెడ్డి కూడా బాధపడుతారని చెప్పారు. రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు కోరుకున్నారని స్పష్టం చేశారు.


# సత్తుపల్లి పట్టణంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



సత్తుపల్లి పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వినుకొండ రమేష్ ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76 వ పుట్టినరోజు వేడుకలుఘనంగానిర్వహించారు.తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు కేక్ కట్ చేసి తమ అభిమాన నాయకుడు పుట్టినరోజు సందర్భంగా ఒకరినొకరు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ మరియు మండల తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# చిల్పూర్ మండలంలో కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నేతల వలస

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో చేరిక.. కండువా కప్పి ఆహ్వానం**







**తెలుగు గళం న్యూస్ ?స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 20**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన సుమారు 30 మంది బీఆర్ఎస్ నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో ఆయన సమక్షంలో వీరంతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

?అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి: ఎమ్మెల్యే కడియం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు నిరంతరం శ్రమించాలని కోరారు.పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుందని, కొత్త – పాత అనే తేడా లేకుండా అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

?చేరిన వారిలో ముఖ్యులు: పార్టీలో చేరిన వారిలో బొల్లెపాక శ్రీనివాస్, ఇల్లందుల రాజు, బొక్కల మహేష్, బొక్కల ఆహారోన్, గడ్డమీది రమేష్, భూక్య శ్రీనివాస్, చిన్నపెల్లి కుమార్, సుక్క ప్రసాద్, తాళ్లపెల్లి వెంకటేశ్వర్లు, చుక్క రాజు తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డమీది సురేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇల్లందుల విజయ్, రవీందర్ రెడ్డి, నీల రాజు మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వీడాలి

**- ఐకేపి సెంటర్ లో వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి**

**- రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య డిమాండ్**

**తెలుగు గళం న్యూస్ ?జఫర్‌గఢ్, ఏప్రిల్ 20**

మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామంలో ఐకేపీ సెంటర్ ప్రారంభించి వారం రోజులు గడుస్తున్నా, నేటికీ ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించకపోవడంపై రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గ్రామంలోని ఐకేపీ సెంటర్ వద్ద రైతులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు.

**రోడ్లపైనే ధాన్యం..అకాల వర్షాలు కురుస్తాయని వణుకుతున్న రైతన్నలు**

ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ.. సెంటర్ ప్రారంభోత్సవం అట్టహాసంగా చేశారే తప్ప, ఒక్క బస్తా కూడా కాంటా వేయలేదని విమర్శించారు.సెంటర్‌లో సరిపడా స్థలం



లేకపోవడంతో రైతులు గత్యంతరం లేక ప్రధాన రహదారులపైనే ధాన్యం ఆరబెట్టుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలు కురిస్తే తమ పరిస్థితి ఏమిటని రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి కొనుగోళ్లు ప్రారంభించకపోతే, రైతులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

?అధికారులు మేల్కోవాలి

సీపీఎం నాయకులు

**సీపీఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, జిల్లా కమిటీ** సభ్యులు ఎండి. షబానా మాట్లాడుతూ..వారం రోజులుగా రైతులు సెంటర్ల వద్ద పడిగాపులు కాస్తున్నా పాలకులకు, అధికారులకు పట్టడం లేదని మండిపడ్డారు.తక్షణమే లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు.?ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వేల్పుల రవి, వండ్లకొండ రాజు, పులిగిల్ల నాగరాజు, ఎండి శంషుద్దీన్, ఎండి భాష, ముస్తఫా, సుమన్, వి. కిరణ్, కొంతం చెన్నయ్య, గౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

# దాహార్తిని తీర్చేందుకు 'చలివేంద్రం' ఏర్పాటు

**- ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం**

**- దాతలే దేవుళ్లన్న ఫౌండేషన్ అధ్యక్షులు ప్రసన్నకుమార్**

**తెలుగు గళం న్యూస్ ?కొడకండ్ల, ఏప్రిల్ 20**

ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకుంది. దాతల సహకారంతో కొడకండ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రయాణికులు, బాటసారులు చల్లటి తాగునీరు తాగి ఉపశమనం పొందుతున్నారు.?ఈ సేవా కార్యక్రమానికి ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దోర్ణం ప్రభాకర్ మొదటి దాతగా వ్యవహరించి, కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. ఆయన చొరవను పలువురు అభినందించారు.?సేవే లక్ష్యం:ప్రసన్నకుమార్ ?ఫౌండేషన్ అధ్యక్షులు పెద్దపూడి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ.. ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ గత ఐదేళ్లుగా వందలాది సేవా



కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తోందని తెలిపారు.ఫౌండేషన్ సభ్యుల అంకితభావం, దాతల అండదండల వల్లే ఇది సాధ్యమవుతోందని పేర్కొన్నారు. "దాతలే దేవుళ్లు" అని ఆయన భావోద్వేగంగా చెబుతూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు.రాబోయే 45 రోజుల పాటు ప్రతిరోజూ ఒక్కో దాత సహకారంతో ఈ చలివేంద్రం కొనసాగుతుందని వెల్లడించారు.?ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి గ్రేస్ కేజియా రాణి, తెలంగాణ గురుకుల ప్రిన్సిపాల్ దిలీప్, ఉప సర్పంచ్ షన్నా, గ్రామ పెద్దలు మరియు వివిధ రోజుల్లో సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన దాతలు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# విబిజి రాంజీ బిల్లు రద్దు చేయాలి

**- పెండింగ్ ఉపాధి బిల్లులు వెంటనే చెల్లించాలి:**

**-- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ!**


**సత్తుపల్లి**,ఆర్ సి,ఏప్రిల్ 20(తెలుగుగళం)న్యూస్: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం సత్తుపల్లి రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద గ్రీవెన్స్ డే సందర్భంగా ఉపాధి కూలీలు ధర్నా నిర్వహించారు. విబిజి రాంజీ బిల్లును రద్దు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, రెండుసార్లు ఫోటో సిస్టంను రద్దు చేయాలని, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ, డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధి, వ్యవసాయ కూలీలు ఎండలో కష్టపడి పని చేస్తున్నప్పటికీ గత మూడు నెలలుగా బిల్లులు చెల్లించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరచే ప్రయత్నంలో భాగంగా కొత్త పథకాన్ని తీసుకువచ్చిందని విమర్శించారు. గతంలో 100 రోజుల పనికి కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం నిధులు అందించేదని, ప్రస్తుతం కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం భారం మోపడం అన్యాయమని పేర్కొన్నారు. 2026 బడ్జెట్‌లో ఉపాధి హామీకి తగిన నిధులు కేటాయించకపోవడం వల్ల కూలీలకు బిల్లులు అందడం లేదన్నారు.ఉపాధి కార్మికులకు సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలని, రోజుకు




రూ.600 కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్రం కనీసం 3 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం భారం మోయలేని పరిస్థితుల్లో కేంద్రం 90 శాతం నిధులు భరించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధి పనిని 150 రోజులకు పెంచడం, రోజుకు రూ.400 కూలి చెల్లించడం, పట్టణాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' కింద సంవత్సరానికి రూ.12,000 అందించడం, మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వడం, పేదలకు ఇండ్లు కల్పించడం వంటి హామీలను నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో: మండల కార్యదర్శి కువ్వారపు లక్ష్మణరావు, ఐద్వా మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, ప్రజానాట్యమండలి నాయకులు కండే సత్యం, అయినంపూడి సనందరావు, తడికమల్ల రామకృష్ణ, బెజవాడ లక్ష్మీనారాయణ, పరిమి సీతామాలక్ష్మి, వల్లెపు లక్ష్మి, వింజి భార్గవి, కారుమంచి శ్రీలక్ష్మి, మారోజు శ్యామల, గద్దల వెంకటేశ్వరరావు, బలుసుపాటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్, ఎంపీడీవోలకు వినతిపత్రాలు సమర్పించారు.

# తాళం వేసిన ఇంటిని దోచేసిన దొంగలు

**దైవ దర్శనం కోసం తిరుపతి వెళ్ళడమే అదునుగా భావించిన దొంగలు**





**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్20(తెలుగుగళం)న్యూస్:** ఖమ్మంజిల్లా సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంలో ఓ కుటుంబం దైవ దర్శనానికి పెద్ద తిరుపతి వెళితే ఇంట్లో బంగారం వెండి డబ్బును తలుపులు పగల కొట్టి చోరీ చేసారు గుర్తు తెలియని దొంగలు. పుచ్చకాయల రవి దంపతులు శుక్రవారం రాత్రి దైవదర్శనానికి పెద్ద తిరుపతి వెళ్లి దైవ దర్శనంచేసుకునిఏలూరులోని తన బావమర్ది ఇంటికి చేరుకోగా పనిమనిషి ఇంటి తలుపులు పగలగొట్టి తెరిచి ఉన్నాయని చరవాణిలోతెలపగాహుటాహుటిన బేతుపల్లి చేరుకొని పోలీసులకు చోరీ గురించి తెలియజేశారు.. తన ఇంటి ఆవరణలో కొబ్బరికాయలు వలిచే తమ వస్తువుతోనే ఇంటి తలుపులను పగలగొట్టి ఇంట్లోనే రెండు బీరువాలను పగలగొట్టి సుమారు ఒక కేజీ వెండి, 8 గ్రాముల బంగారం, పదివేల రూపాయల వరకు నగదును గుర్తుతెలియని దొంగలు దోచుకు వెళ్లారని కరెంట్ మెయిన్ ఆఫ్ చేసి సీసీ కెమెరాల వైర్లను తొలగించారని వాపోయారు.సత్తుపల్లి ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు సంఘటనా స్థలాని కి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# సత్తుపల్లిలో అక్రమ ఇసుక దందా- - అధికారుల నిఘా లోపం

**- కళ్లెదుటే సాగుతున్న ఇసుక మాఫియా ఆటలు- చోద్యం చూస్తున్న అధికారులు.**
**- సామాన్యులకు భారమైన ఇసుక ధరలు -- కుదేలవుతున్న నిర్మాణ రంగం.**
**- బిల్డింగ్ మెటీరియల్స్ పేరుతో అక్రమ ఇసుక నిల్వల వ్యాపారం**
**- రాత్రిపూట టిప్పర్లలో యార్డులకు రహస్య ఇసుక రవాణా.**
**- పుట్టగొడుగుల్లా పెరుగుతున్న అక్రమ ఇసుక యార్డులు**
**- ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**
**- సరసమైన ధరలకు ఇసుక అందించాలని ప్రజల విజ్ఞప్తి**





**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్20(తెలుగుగళం) న్యూస్:**సత్తుపల్లి పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో అక్రమ ఇసుక వ్యాపారం రోజురోజుకూ విస్తరిస్తూ ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది. ప్రభుత్వ నియంత్రణకు విరుద్ధంగా, ఇసుక మాఫియా బహిరంగంగానే తమ దందాను కొనసాగిస్తూ భారీగా లాభాలు ఆర్జిస్తున్నట్లుఆరోపణలువెల్లువెత్తుతున్నాయి.ప్రస్తుతం ట్రాక్టర్ ట్రక్కు ఇసుక ధర రూ.6500 వరకు చేరడంతో సామాన్య ప్రజలు ఇళ్ల నిర్మాణం చేసుకోవడం కష్టంగా మారింది. అధికారికంగా అందాల్సిన ఇసుక సరఫరా సక్రమంగా లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోతున్నారు.పట్టణం చుట్టుపక్కల ప్రాంతాల్లో పుట్టగొడుగుల్లా అక్రమ ఇసుక నిల్వల యార్డులు ఏర్పడటం గమనార్హం. ఇవి బిల్డింగ్ మెటీరియల్స్ పేరుతో నడుస్తున్నప్పటికీ, వాస్తవానికి అక్రమ ఇసుక నిల్వలు, విక్రయాలకు కేంద్రాలుగా మారాయి. ఈ యార్డుల ద్వారా భారీ స్థాయిలో ఇసుక నిల్వ చేసి, అధిక ధరలకు విక్రయిస్తున్నారు.ఇంకా విచిత్రమేమంటే, ఆంధ్రా ప్రాంతం నుండి రహస్యంగా టిప్పర్లలో రాత్రి వేళల్లో ఇసుకను తరలించి సత్తుపల్లిలో డంపింగ్ చేస్తున్నట్లు సమాచారం. రాత్రి సమయంలో జరుగుతున్న ఈ అక్రమ రవాణా పై అధికారుల నిర్లక్ష్యం అనుమానాలకు తావిస్తోంది. ఇసుక మాఫియా పూర్తిస్థాయిలో తమ నెట్‌వర్క్‌ను విస్తరించుకుని ఎలాంటి అడ్డంకులు లేకుండా కార్యకలాపాలు కొనసాగిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి అక్రమ ఇసుక రవాణా, నిల్వలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇసుక మాఫియాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి,అక్రమయార్డులనుమూసివేయడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలుతీసుకోవాలనికోరుతున్నారు.ప్రభుత్వం కూడా ఈ సమస్యను సీరియస్‌గా తీసుకుని ప్రజలకు సరసమైన ధరలకు నాణ్యమైన ఇసుక అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ దందాకు చెక్ పెట్టి, పారదర్శకంగా ఇసుక సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేయడంఅత్యవసరమని అభిప్రాయపడుతున్నారు.

# మహాత్మ బసవేశ్వరుని ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలి:ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు


**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**
భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం జగజ్యోతి శ్రీ మహాత్మ బసవేశ్వర 892వ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా ఆయన బసవేశ్వరుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 12వ శతాబ్దంలోనే కుల రహిత సమాజం కోసం, సామాజిక సమానత్వం కోసం మహాత్మ బసవేశ్వరుడు చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. బసవన్న బోధించిన సూత్రాలు, ఆయన చేపట్టిన సామాజిక విప్లవం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, ఆయన ఆశయ సాధనకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇందిర, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి క్రాంతి కిరణ్ పాల్గొన్నారు. వీరితో పాటు బీసీ సంఘాల ప్రతినిధులు కంపాటి రాజయ్య, మాటూరి శ్రీనివాస్, రుద్రశెట్టి యుగేందర్, మాటూరి మంజుల, శివ దర్శనం, సతీష్ మరియు వివిధ సంఘాల నాయకులు, కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో ని బసవన్నకు భక్తిశ్రద్ధలతో నివాళులు అర్పించారు.




# సత్తుపల్లి బస్ డిపోలో అగ్నిమాపక అవగాహన సదస్సు"







**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రిల్ 20(తెలుగుగళం)న్యూస్:**
అగ్నిమాపక వారోత్సవాలు (ఏప్రిల్ 14-20) సందర్భంగా సత్తుపల్లి బస్ డిపోలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.అగ్ని ప్రమాదాలు సంభవించిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తక్షణ చర్యలు గురించి సిబ్బందికి వివరించారు.ఈ కార్యక్రమంలో: సత్తుపల్లి బస్ డిపో మేనేజర్ జి. లక్ష్మీనారాయణ, డిపో సిబ్బంది, సత్తుపల్లి కేంద్ర అగ్నిమాపక అధికారి వై. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.అలాగే ఈ. రమేష్ (లీడింగ్ ఫైర్ ఫైటర్), ఎం. మోషేబాబు (ఫైర్ ఫైటర్ ట్రెయినీ), జి. వీరబాబు (ఫైర్ ఫైటర్), జి. రవికాంత్ (ఫైర్ ఫైటర్) తదితరులు హాజరయ్యారు.అగ్ని ప్రమాదాల నివారణలో అవగాహన ఎంతో ముఖ్యమని అధికారులు తెలిపారు.

# వేసవి సెలవులను సద్వినియోగం చేయండి

**- భవిష్యత్తు అవసరాల కాలానుగుణంగా మార్పులు.**
**- తల్లిదండ్రులకు, విద్యార్థులకు సూచనలు.**





**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్20(తెలుగుగళం) న్యూస్:** సత్తుపల్లిలోని విశ్వశాంతి విద్యాలయంలో విద్యా సంవత్సరం ముగిసిన సందర్భంగా విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు మరియు ఫైనల్ పరీక్షల సమాధానపత్రాలనుసోమవారంఅందజేశారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు హాజరై, తమ పిల్లల విద్యాప్రగతిపై ఉపాధ్యాయులతో చర్చించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు ,నరుకుళ్ళ సత్యనారాయణ, ఉపాధ్యాయులు మాట్లాడుతూ, వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలనిసూచించారు.కాలానుగుణంగా విద్యావిధానంలో అనేక మార్పులు వస్తున్నాయని అన్నారు . భవిష్యత్తు అవసరాలకనుగుణంగా ఈ విధానంలో మార్పులు చేస్తున్నట్లు తెలిపారు.గణితం, తెలుగు, కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, ఏ ఐ టెక్నాలజీ వంటి ప్రధాన అంశాల్లో పటిష్టమైన పునాది ఏర్పర్చుకోవాలని తెలిపారు.వేసవి శిక్షణలో భాగంగా ఈ కోర్సులు విశ్వశాంతిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మొబైల్ ఫోన్ వినియోగాన్ని పరిమితం చేయాలి. వ్యక్తిగత పరిశుభ్రతపాటించాలి.విద్యార్థులు ఆరోగ్యాన్నికాపాడుకుంటూ, తమ చదువుపై దృష్టి పెట్టి, రాబోయే విద్యా సంవత్సరానికి సిద్ధంగా ఉండాలని ప్రిన్సిపల్ సూచించారు

# రాయబార భారం



మా కాలేజీలోనే డిగ్రీ చదువుతున్న మాలను రవీందర్ అన్నయ్యవాళ్ల ఫ్రెండ్ ఇష్టపడ్డాడు. అందుకోసం ఆమెను పరిచయం చేసుకొమ్మని రవీందర్ అన్నయ్య నన్ను అడిగారు. నేను అవుననో, కాదనో చెప్పేలోగానే.. నా చేతిలో రెండు వందలు పెట్టారు. అప్పుడే వచ్చిన చిన్నాన్న వాళ్లు.. నాన్నే నాకు డబ్బులు పంపారని అనుకున్నారు.
క్కడ ఇంకొక సంగతి చెప్పాలి. నేను ఇంటర్ రెండో సంవత్సరంలోకి వచ్చేసరికి మా ఆర్థిక పరిస్థితి మాత్రమే కాదు, హైదరాబాదులోని చిన్నాయనల ఆర్థిక పరిస్థితులు కూడా దిగజారాయి. చిన్నాయనలిద్దరికీ ఉద్యోగాలు లేవు. పెద్ద చిన్నాయనకు అప్పటికే ఇద్దరు పిల్లలు. వాళ్ల స్కూలు ఫీజులు, ఇతర ఖర్చులకు డబ్బు ఎలా సమకూర్చేవారో తెలియదు. ఆ సంవత్సరమే చిన్న చిన్నమ్మతోబాటు పెద్ద చిన్నమ్మ కూడా మళ్లీ ప్రెగ్నెంట్‌గా ఉన్నారు.
మొత్తం ఉమ్మడి కుటుంబంలో ఏడుగురితోబాటు అదనంగా నేను ఒకదాన్ని. వాళ్లకు బమ్మెర నుండి బియ్యం లాంటివి వచ్చేవనుకుంటా. వాళ్లది పెద్ద ఇల్లు కనుక కాంపౌండ్‌ను అనుకుని ఉన్న మూడు నాలుగు పోర్షన్లు అద్దెకు ఇచ్చేవారు, ఆ డబ్బు వచ్చేది. మా అమ్మ ఆ ఇంటి ఆడబిడ్డ అని నన్ను బాగానే చూసేవారు. అమ్మ అప్పుడప్పుడూ ఏవైనా పంపించేది గానీ, మొదట్లోనే వాళు వద్దన్నారని డబ్బు ఏమీ పంపేది కాదు.
అప్పుడప్పుడూ చిన్నాయనల్లో ఎవరో ఒకరు నా దగ్గర డబ్బు బదులు తీసుకుని వాళ్లకు రాగానే మళ్లీ ఇచ్చేవారు. నా దగ్గర మాత్రం డబ్బులు ఎక్కడుంటాయి? మా నాన్న నేను హైదరాబాద్ వచ్చేటప్పుడు పుస్తకాలకో, పెన్నులకో, పేపర్లకో అవుతాయని ఇచ్చినవే. అయితే, నేను పెద్ద స్పెండింగ్ లేడీ ఆఫ్ ఇండియా. 'నీ దగ్గర పైస ఒక్కరాత్రి కూడా నిద్ర చేయదు' అని అమ్మ ఎప్పుడూ అంటుండేది. ఇప్పటికీ అంతే! నేను బ్యాంకర్‌ని అయినా కూడా నాకు పెద్దగా సేవింగ్స్ ఏమీ ఉండవు.ఇంతకూ రవీందర్ అన్నయ్య డబ్బు ఇచ్చి వెళ్లిన మర్నాడే.. చిన్నాయనల్లో ఒకరికి డబ్బు అవసరం ఏర్పడి అడిగితే నా దగ్గరున్న ఆ రెండు వందలూ ఇచ్చేసాను. అది తిరిగి ఇవ్వడం ఆయనకు తొందరగా కుదరలేదు.ఇక మాలను కలుసుకోవడం, ఆమెతో స్నేహం పెంచుకోవడం అనేది నా వల్ల కాలేదు. మాది ఒకే కాలేజీ అయినా, మా బిల్డింగ్ వేరు, తన బిల్డింగ్ వేరు. పైగా తొమ్మిది నుండి నాలుగు వరకు మాకు ప్రాక్టికల్స్, థియరీ క్లాసులు ఉండేవి. మధ్యలో లంచ్‌లో నేను ఇంటికొచ్చి తిని వెళ్లేదాన్ని. నాలుగవగానే అయిదు నిముషాల్లో ఇంటికి రాకపోతే నాయనమ్మ వాళ్లు కంగారు పడతారని భయం. పైగా నేను ఉన్నది బంధువుల ఇంట్లో. ఆ స్పృహతోనే ఎప్పుడూ ఉండేదాన్ని.
ఓసారి లెక్చరర్ రాకపోవడం వల్ల మాకేదో క్లాసు క్యాన్సిల్ అయింది. అప్పుడు మాలను కలుద్దామని బర్కత్‌పూరాలో ఉన్న సత్తెమ్మ నరసింహారావు కాలేజీ బిల్డింగ్‌కు వెళ్లాను. మాల వాళ్లకు క్లాసు ఉంది. అది అయ్యేదాకా ఆగి ఆమెను కలిసాను. "బాగున్నవా అక్కా!" అని అడిగాను. "బాగున్నాను! ఏంటీ ఇటొచ్చావ్?" అన్నది మాల. అప్పటికే ఆమె ఉచ్చారణ తెలంగాణా వదిలేసి ఆంధ్రాకు మారిపోయింది. ఆమె డ్రెస్సింగ్, మేనరిజం అన్నీ మారాయి. సెలవుల్లో మాతో ఆడిన మాల వేరు. చుట్టూ పరిసరాలు అలాంటివి.
నేను అబద్ధం చెప్పలేను. అలాగని నిజమూ చెప్పడానికి కుదరదు. 'నీ కోసమే! నీతో పరిచయం పెంచుకోవడం కోసమే వచ్చాను' అంటే ఏమైనా బాగుంటుందా? అసలు ఉన్న విషయం చెబితే ఆమె ఊరుకుంటుందా! ఎన్నో సందేహాలు.
"ఏం లేదక్కా! ఉత్తగనే ఒచ్చిన!" అన్నాను గొంతు తడారిపోతుంటే. మాల నావంక చిత్రంగా చూసి.. "సరే! నాకు క్లాసుంది" అని వెళ్లిపోయింది. నాక్కూడా క్లాసుకు టైం అవుతుంటే వచ్చేసాను. ఆ రోజే నాకు అర్థం అయింది, నేను ఆమెతో చనువో, స్నేహమో కొనసాగించే అవకాశమే లేదని. ముందు నాకంత చొరవ గానీ, మనుషుల్ని ఆకట్టుకునే లక్షణం గానీ, సరదాగా కబుర్లు చెప్పి కట్టిపడేసే చాణక్యం గానీ లేవని అర్థమైంది. ఆ తర్వాత రెండు మూడుసార్లు ఆమె కనిపించినప్పుడు నేను నవ్వితే తనూ నవ్వేది, ఒక్కోసారి అదీ లేదు. అంతే!
ఇక నా ముందున్న పెద్ద సమస్య అన్నయ్య వాళ్ల ఫ్రెండు తాలూకూ రెండొందలు వెనక్కి ఇవ్వడం. ఆ డబ్బు నా దగ్గర లేదు. చిన్నాయన ఇచ్చాక ఇవ్వాలి. తీరా ఆయన ఇచ్చేసరికి మా పరీక్షలైపోయి మా ఊరికొచ్చేసాను. పైగా అన్నయ్య కలిసినప్పుడే డబ్బు ఇవ్వాలి. నాకై నేను వెళ్లలేను. అమ్మకు అసలు విషయం చెప్పలేను.
ఇంతలోకే పెద్ద ఉపద్రవం వచ్చిపడింది. మా మేనత్త కూతురు డెలివరీ కోసం పుట్టింటికి వచ్చింది. ఆమెను చూసి రావడానికి వెళ్లిన అమ్మ తిరిగి వస్తూనే మొహమంతా జేవురించి నా మీద మండిపడుతూ..మా ఆయనతోని చెబ్తుంటే ఇని నా ఇజ్జత్ పోయింది' అని నన్ను దెప్పుతుంటే దీన్ని అడుగుతున్న!" అంటూ.. అమ్మ నామాటే వినిపించుకోకుండా నాన్నతో చెప్పింది. అంతే! నాన్నకు ఒళ్లెరుగని కోపం వచ్చింది. అంత కోపం నాన్నలో నేనెప్పుడూ చూడలేదు. పిచ్చి కోపంతో నన్ను ఎడాపెడా కొట్టాడు. ఇంకా చాలక అక్కడే మూలకున్న కర్ర తీసుకొని బాదాడు. నా ఒళ్లంతా ఎ"నీకింత బుద్ధి లేదేమే! మీ నాన పంపిన పైసలు గాక ఎవరె-వరో కొత్తోళ్ల దగ్గర అప్పులు జేస్తవా? పైనుంచి గిన్ని రోజులైంది, నాకన్న చెప్పవా!? మిమ్ములనిద్దర్ని చదివిచ్చేటందుకు ఎంతమంది కాళ్లు పట్టుకున్న? ఎన్నిమా ఆయనతోని చెబ్తుంటే ఇని నా ఇజ్జత్ పోయింది' అని నన్ను దెప్పుతుంటే దీన్ని అడుగుతున్న!" అంటూ.. అమ్మ నామాటే వినిపించుకోకుండా నాన్నతో చెప్పింది. అంతే! నాన్నకు ఒళ్లెరుగని కోపం వచ్చింది. అంత కోపం నాన్నలో నేనెప్పుడూ చూడలేదు. పిచ్చి కోపంతో నన్ను ఎడాపెడా కొట్టాడు. ఇంకా చాలక అక్కడే మూలకున్న కర్ర తీసుకొని బాదాడు. నా ఒళ్లంతా ఎ( అవతారాలెత్తిన? 'ఆడపిల్లలకు చదువులెందుకు?' అని ఎంత మందితోటి మాటలు పడి చదివిచ్చిన? ఆమె అన్నన్ని మాటలంటుంటే నా తలకాయ కొట్టేసినట్టయింది.. ఎరికేనా?" అంటూ దులిపేసింది.
"ఏమైందమ్మా? నేను ఎవరి దగ్గర పైసలు తీసుకున్న?" అని నేను అడుగుతుండగానే.. నాన్న ఆ మాటలు విన్నట్టున్నాడు. "ఏంటిది? ఏమైంది?" అంటూ అక్కడికొచ్చాడు.
"ఏమో! ఇదట ఆ... రమ్మ భర్త స్నేహితుని దగ్గర రెండు వందలు బదులు తీసుకొని మళ్ల ఇయ్యలేదట. ఆమె ఇవాళ నాతోని.. 'మనలో మనం అంటే ఏం గాదుగానీ, గట్ల పరాయోళ్ల పైసలు ఎగ్గొడితే ఏం మంచిగుంటది? ఆయిన మా ఆయనతోని చెబ్తుంటే ఇని నా ఇజ్జత్ పోయింది' అని నన్ను దెప్పుతుంటే దీన్ని అడుగుతున్న!" అమా ఆయనతోని చెబ్తుంటే ఇని నా ఇజ్జత్ పోయింది' అని నన్ను దెప్పుతుంటే దీన్ని అడుగుతున్న!" అంటూ.. అమ్మ నామాటే వినిపించుకోకుండా నాన్నతో చెప్పింది. అంతే! నాన్నకు ఒళ్లెరుగని కోపం వచ్చింది. అంత కోపం నాన్నలో నేనెప్పుడూ చూడలేదు. పిచ్చి కోపంతో నన్ను ఎడాపెడా కొట్టాడు. ఇంకా చాలక అక్కడే మూలకున్న కర్ర తీసుకొని బాదాడు. నా ఒళ్లంతా ఎ(ంటూ.. అమ్మ నామాటే వినిపించుకోకుండా నాన్నతో చెప్పింది. అంతే! నాన్నకు ఒళ్లెరుగని కోపం వచ్చింది. అంత కోపం నాన్నలో నేనెప్పుడూ చూడలేదు. పిచ్చి కోపంతో నన్ను ఎడాపెడా కొట్టాడు. ఇంకా చాలక అక్కడే మూలకున్న కర్ర తీసుకొని బాదాడు. నా ఒళ్లంతా ఎర్రగా వాతలు తేలాయి. వాటి బాధ కన్నా నన్నెవరూ అర్థం చేసుకోవడం లేదన్న బాధ నాకెక్కువైంది. ఇక ఉండలేక "పొల్లను చావగొడ్తరా ఏంది?" అంటూ అమ్మ అడ్డుపడింది.
ఆ తర్వాత నేను అమ్మకు విషయమంతా చెప్పాను. "మరి మొదలమా ఆయనతోని చెబ్తుంటే ఇని వినిపించుకోకుండా నాన్నతో చెప్పింది. అంతే! నాన్నకు ఒళ్లెరుగని కోపం వచ్చింది. అంత కోపం నాన్నలో నేనెప్పుడూ చూడలేదు. పిచ్చి కోపంతో నన్ను ఎడాపెడా కొట్టాడు. ఇంకా చాలక అక్కడే మూలకున్న కర్ర తీసుకొని బాదాడు. నా ఒళ్లంతా వే( చెప్పొద్దా?" అంటూ అమ్మ ఎంతో బాధపడి, నా ఒళ్లంతా కొబ్బరినూనె రాసింది. ఏ రాత్రో నేను నిద్రలోకి జారుకుంటుండగా నాన్న నా పక్కన కూచుని.. ఒళ్లంతా నిమరడం గమనించి నా కళ్లల్లోంచి నీళ్లు వచ్చాయి. అయినా అలాగే కళ్లు మూసుకున్నాను.ఆ మర్నాడే నాన్న మాకు పాలిచ్చే బర్రెను దూడతోసహా అమ్మేసి.. మా వదిన భర్తకు రెండు వందలు మనీయార్డర్ చేసి ఆ మాట ఆమెకు చెప్పేసా డు. దాంతో నా రాయబార భారం తొలగిపోయింది.

# మే చివరి నాటికి బ్యారేజీల మరమ్మతులు పూర్తి కావాల్సిందే! - బోర్ల తవ్వకంపైనే కీలక సమాచారం

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ చర్యల్లో తెలంగాణ ప్రభుత్వం వేగం పెంచింది. మేడిగడ్డ కుంగుబాటు, ఇతర లోపాలు తలెత్తిన బ్యారేజీల పునరుద్ధరణకు కావాల్సిన డిజైన్లను సిద్ధం చేసుకుంటోంది. ప్రధానంగా బోర్ల తవ్వకంపైనే కీలక సమాచారం ఆధారపడి ఉన్నట్లు నిపుణులు సూచిస్తుండడంతో రోటర్ టైప్ డ్రిల్లింగ్ విధానంలో ముమ్మరంగా తవ్వకాలు చేస్తున్నారు. ఈ తరహా యంత్రాలు దేశవ్యాప్తంగా పరిమిత సంఖ్యలో ఉండటంతో వాటిని సమకూర్చుకునే పనిలో ఇంజినీర్లు బిజీగా ఉన్నారు. వీలైనన్ని మెషిన్లు ఏర్పాటు చేసి, వేగంగా పరీక్షలు పూర్తి చేయాలని ఇటీవల నిర్వహించిన సమీక్షల్లో సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.అతి జాగ్రత్తగా పరీక్షలు : మేడిగడ్డ బ్యారేజీలో 2023 అక్టోబర్?లో ఏడో బ్లాకులో పియర్స్ కుంగుబాటుకు లోనయ్యాయి. అప్పటి నుంచి బ్యారేజీ ఆపరేటింగ్‌ను పూర్తిగా నిలిపివేశారు. దీంతో బ్యారేజీల వద్ద పెద్ద ఎత్తున ఇసుక మేటలు వేసింది. కుంగిన ప్రాంతాల్లో పునాదుల్లోకి ఇసుక, నీటి ప్రవాహం వెళ్లి చేరింది. ఇప్పుడు ర్యాఫ్ట్ వద్ద బోర్



డ్రిల్లింగ్‌లను చేపట్టారు. బోర్ తవ్వకాలతో ఇప్పటికే కదిలిన నిర్మాణాలు మళ్లీ కుదుపునకు లోనయ్యే వీలుంటుంది. అందుకే రోటర్ టైప్ మెష ి న్లను వినియోగిస్తున్నారు.బ్యారేజీల్లో కాంక్రీట్ పటుత్వంపై పరీక్ష? : ఒక్కో అడుగును అతి జాగ్రత్తగా తవ్వుకుంటూ వెళ్తున్నారు. మూడు బ్యారేజీల్లో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో ఏక కాలంలో తవ్వకాలు చేపట్టాలంటే 100కు పైగా మెషిన్లు అవసరమని ఇంజినీర్లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. మరోవైపు బ్యారేజీల్లో కాంక్రీట్ ఎంత పటుత్వంగా ఉంది, ఇతరత్రా లోపాలు ఇంకా ఏవైనా ఉన్నాయా అనేది భూ భౌతిక, టెక్నికల్ పరీక్షల ద్వారా గుర్తించనున్నారు. ఇందులో అనుభవం ఉన్న సెంట్రల్ ాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్ఎస్) నిపుణుల నేతృత్వంలో ఈ టెస్టులను నిర్వహిస్తున్నారు.మే నెలాఖరు వరకు ఓ అంచనా : అధునాతన గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ స్కానింగ్, ఎలక్ట్రో రెసిఫినిటీ టెస్ట్, డ్రోన్ సర్వేలు చేయనున్నారు. ఎన్జీఆర్ఐ (నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) సహకారం కూడా తీసుకుంటున్నారు.

బ్యారేజీల పునరు ద్ధరనకు ఏం చేయాలనేది మే నెలాఖరు నాటికి ఒక అంచనాకు వచ్చే అవకాశాలు ఉంటాయని నీటి పారుదల అధికార వర్గాలు పేర్కొంటు న్నాయి. అప్పటిలోగా పరీక్షలు పూర్తవుతాయని, ఆ ఫలితాల ఆధారంగా డిజైనర్ కన్సల్టెంట్ ఆఫ్రి ఇండియా పునరావాస డిజైన్లు రూపొందించే అవకాశం ఉంది. దీనికి ఐఐటీ ముంబయి ఎక్స్పర్ట్స్ సహకరించ నున్నారు. వానాకాలంలో డిజైన్లు సిద్ధం చేసుకుని మరమ్మతు పనులు ప్రారంభించ ్నున్నట్లు ఇంజినీర్లు చెబుతున్నారు.మేడిగడ్డ బ్యారేజీని ఈరోజు సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలిం చనున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలంలో గోదావరి నదిపై ఉన్న ఈ బ్యారేజీ రెండున్నరేళ్ల కింద కుంగడంతో ప్రభుత్వం పునరుద్ధరణ చర్యలు చేపట్టిన నేపథ్యంలో సీఎం పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది. ఈ పరీక్షలు సహా ఇతర పనులను సీఎం పరిశీలిస్తారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ అప్పట్లో బుంగలు పడినటువంటి లోపాలు వెలుగుచూశాయి. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) మార్గదర్శకాల మేరకు నీటిపారుదలశాఖ బ్యారేజీల పునరుద్ధరణ చర్యలను జాగ్రత్తగా చేపడుతోంది.తానే స్వయంగా పరిశీలిస్తానని చెప్పి : ఇటీవల హైదరాబాద్‌లో మేడిగడ్డ బ్యారేజీ పనులపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో పునరుద్ధరణ, పునరావాస చర్యల్లో వేగం పెంచాలని, ఇతర రాష్ట్రాల నుంచి అవసరమైన మెషిన్లు తెప్పించాలని సీఎం ఆదేశించారు. తాను స్వయంగా పనులను పరిశీలిస్తానని అధికారులకు ఆనాడే చెప్పారు. ఈ మేరకు మేడిగడ్డ బ్యారేజీ వద్ద జరుగుతున్న బోర్ డ్రిల్లింగ్, ఇతర పనులను ఈరోజు చూడనున్నారు. అనంతరం నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కలిసి డ్యాం సైట్‌లో అధికారులతో సీఎం సమావేశమై సమీక్ష చేయనున్నారు.

# జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి రావడం..హరీశ్ రావుకు ఇష్టం లేదు



జగిత్యాల, ఏప్రిల్ 20: బీఆర్ఎస్ పార్టీలోని నేతలపై స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోమవారం జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలో ముసలం మొదలైందన్నారు. ఈ రోజు జగిత్యాల వేదికగా జరుగుతున్న బీఆర్ఎస్ సభకు ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్ రావు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ సభ జగిత్యాలలో జరుగుతుంటే.. హరీశ్ రావుకు ఢిల్లీకి ఏం పని అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డి రావడం.. హరీశ్ రావుకు ఇష్టం లేదన్నారు. జీవన్ రెడ్డి ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ ఎదగదన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, హరీశ్ రావులను ఉరి తీయాలని జీవన్ రెడ్డి అనలేదా? అని ప్రశ్నించారు. హరీశ్ రావుతో బీఆర్ఎస్‌లోని పలువురు ఎమ్మెల్యేలు మంతనాలు జరిపారని విమర్శించారు. తెలంగాణ వద్దన్న జీవన్ రెడ్డిని పార్టీలోకి ఎలా తీసుకుంటారంటూ బీఆర్ఎస్ నేతలను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సూటిగా ప్రశ్నించారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. తనకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని జీవన్ రెడ్డి చాలా కాలంగా తీవ్ర ఆవేదనతో ఉన్నారు. ఇటీవల ఆయన ఆ పార్టీకి రాజీనామా చేశారు. బీఆర్ఎస్‌లోకి రావాలంటూ ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. స్వయంగా జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆహ్వానించారు. అనంతరం ఎర్రవెల్లిలోని ఫాం హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో జీవన్ రెడ్డి సమావేశమయ్యారు. ఆ పార్టీలో చేరేందుకు జీవన్ రెడ్డి సుముఖత వ్యక్తం చేశారు. దీంతో ఏప్రిల్ 20వ తేదీన జగిత్యాల సభలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఆధ్వర్యంలో జీవన్ రెడ్డి కండువా కప్పుకోనున్నారు. ఈ నేపథ్యంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై విధంగా స్పందించారు.

# చెన్నూరులో పోలీసు వ్యవస్థ ఉందా



చెన్నూరు: నియోజకవర్గం భీమారంలో కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడ్డ గోపాల్‌ను మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పరామర్శించారు. మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అతన్ని సోమవారం కలిసి ఘటన గురించి ఆరా తీశారు. వైద్యులతో మాట్లాడి గో పాల్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం బాల్క సుమన్ మాట్లాడుతూ.. మంత్రి వివేక్ అండదండలతోనే కాంగ్రెస్ నేతలు దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. చెన్నూరు నియోజకవర్గంలో అసలు పోలీసు వ్యవస్థ ఉందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల అరాచకాలను ప్రశ్నించడం తప్పా అని నిలదీ శారు. బీఆర్ఎస్ నేతలపై పోలీసులు అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. పోలీసుల తీరుపై కోర్టును ఆశ్రయిస్తామని.. వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతామని స్పష్టం చేశారు.అసలేం జరిగింది?బాధితుడు గోపా ల్ తెలిపిన వివరాల ప్రకారం.. భీమారం గ్రామ పంచాయతీ నిధులను సర్పంచ్ ఉస్కవ ుల్ల విజయలక్ష్మి కుటుంబ సభ్యులు, అనుచరుల వ్యక్తిగత ఖాతాల్లోకి మళ్లించారని ఆరోపిస్తూ గత వారం నుంచి సోషల్ మీడియాలో ప్రశ్నిస్తు న్నారు. అదేవిధంగా మంత్రి వివేక్ వెంకట స్వామి ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని కూడా పోస్టులు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో హైవే రోడ్డుపై గోపాల్‌ను అడ్డగించి గుంపులుగా చేరుకున్న కొంతమంది తీవ్రంగా దాడి చేశారు. పోలీసుల సమక్షంలోనే గోపాల్‌ను కొట్టారని స్థానికులు చెబుతున్నారు.అంతకుముందు ఓ వర్గానికి చెందిన ఆలయ నిర్మాణ కార్యక్రమం పేరుతో మందు, విందు ఏర్పాటు చేసి, అక్కడే గోపాల్‌పై దాడికి పథకం రచించినట్లు బాధితుడు ఆరోపించాడు. తనను హత్య చేసేందుకు ప్రయత్నించారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న ఎస్సై రాజేందర్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో ప్రధాన నిందితుడు ఉస్కమల్ల పున్నం చందు అనుచరులు, కాంగ్రెస్ నాయకుడు ఆవుల సురేష్ యాదవ్‌తో పాటు మొత్తం 8 మందిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన గోపాల్‌ను మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించగా, ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నారు. ఘటనపై మరింత విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# 9 రాష్ట్రాలు - 850 కేసులు - రూ.150 కోట్లు - భారీ సైబర్ నెట్‌వర్క్‌ను ఛేదించిన పోలీసులు

హైదరాబాద్: మ్యూల్ ఖాతాలు తెరిచేందుకు సహకరిస్తున్న బ్యాంకు అధికారులే లక్ష్యంగా ఆపరేషన్ ఆక్టోపస్‌ను ప్రారంభించారు హైదరాబాద్ పోలీసులు. ఇన్వెస్ట్‌మెంట్ ట్రేడింగ్, డిజిటల్ అరెస్ట్ సహా పలు రకాల సైబర్ మోసాలతో సామాన్యుడి నడ్డి విరుస్తున్న సైబర్ నేరగాళ్లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఆక్టోపస్ 2.0లో భాగంగా దేశవ్యాప్తంగా సాగుతున్న భారీ సైబర్ మోసాల కీలక నెట్‌వర్క్‌ను పోలీసులు ఛేదించారు. మొత్తం 9 రాష్ట్రాల్లో సోదాలు నిర్వహించి, బ్యాంకు అధికారులు సహా 52 మంది నిందితులను అరెస్టు చేశారు.సైబర్ నేరగాళ్లతో కుమ్మక్కైన బ్యాంకు అధికారులు : ముఠాలకు అండగా నిలుస్తున్న బ్యాంకు అధికారులే లక్ష్యంగా ఈ ఆపరేషన్ కొనసాగింది. వీరంతా పెట్టుబడి పేరుతో మోసాలు, ట్రేడింగ్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో అమాయకులను బెదిరించి భారీగా సొమ్ము దోచుకుంటున్నారు. నిందితుల్లో 32 మంది బ్యాంకు అధికారులు, 15 మంది మ్యూల్ ఖాతాదారులు, ఐదుగురు మధ్యవర్తులు ఉన్నారు. సైబర్ నేరగాళ్లతో కుమ్మక్కైన కొందరు బ్యాంకు అధికారులు, వారి కోసం అక్రమంగా బ్యాంకు ఖాతాలు తెరిచి ఇస్తున్నట్లు దర్యాప్తులో



తేలింది.తొమ్మిది రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు : ఆపరేషన్ ఆక్టోపస్-1లో 16 రాష్ట్రాల నుంచి 117 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వారిని కస్టడీలో విచారించగా పోలీసులకు పలు కీలక అంశాలు లభ్యమయ్యాయి. వీటి ఆధారంగా ఆపరేషన్ 2.0ని పోలీసులు నిర్వహించారు. హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు, ఏసీపీ శివ మారుతి నేతృత్వంలో 16 ప్రత్యేక బృందాలు మొత్తం 7 రోజుల పాటు తొమ్మిది రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఆపై ఈ సైబర్ నెట్‌వర్క్‌ను ఛేదించారు.రూ.150 కోట్ల మేర మోసాలు : సైబర్? క్రైమ్? పోలీసులు మహారాష్ట్ర, ఢిల్లీ, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, బిహార్, తెలంగాణ రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. కీలక నిందితులను, వారికి సహకరిస్తున్న బ్యాంకు అధికారులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి 26 మొబైల్ ఫోన్లు, 14 చెక్ బుక్స్, రెండు పెన్ డ్రైవ్‌లు, ఒక ల్యాప్ టాప్‌తో పాటు 21 షెల్ కంపెనీల స్టాంపులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

కాగా దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. బాధితుల సొమ్మును దారి మళ్లించేందుకు నేరగాళ్లు ఏకంగా 350 బ్యాంకు ఖాతాలను వినియోగించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఖాతాలకు దేశవ్యాప్తంగా నమోదైన సుమారు 850 సైబర్ కేసులతో సంబంధం ఉందని, వీటి ద్వారా దాదాపు రూ.150 కోట్ల మేర మోసాలు జరిగినట్లు గుర్తించారు.“సైబర్ నేరాల కట్టడిలో ‘జీరో టాలరెన్స్’ విధానాన్ని అమలు చేస్తున్నాం. చట్టాన్ని ఉల్లంఘించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తి లేదు. కొన్ని ప్రైవేటు బ్యాంకులు కేవైసీ నిబంధనలను తుంగలో తొక్కుతూ, సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండానే ఖాతాలు తెరవడానికి అనుమతించడం వల్లే ‘మ్యూల్’ ఖాతాలు పుట్టుకొస్తున్నాయి. బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం నేరగాళ్లకు వరంగా మారుతోంది. ఇలాంటి ఉదంతాల్లో బాధ్యులైన వారిపై ఉక్కుపాదం మోపుతాం. బాధితులకు సత్వర న్యాయం చేకూర్చడమే లక్ష్యంగా దర్యాప్తును ముమ్మరం చేశాం. ముఠాల్లోని కీలక వ్యక్తులను కొనసాగుతోంది” - సజ్జనార్, హైదరాబాద్ సీపీఅక్రమాలకు సహకరిస్తే చట్టపరమైన చర్యలు : నేరగాళ్ల ఉచ్చులో పడకుండా ప్రజలు స్వీయ నియంత్రణ పాటించాలని, అధిక లాభాల పేరుతో వచ్చే ఆకర్షణీయమైన ప్రకటనలను నమ్మకూడదని హైదరాబాద్ సీపీ సజ్జనార్? కోరారు. షేర్ మార్కెట్ ట్రేడింగ్?లో పెట్టుబడులు పెట్టే ముందు సదరు సంస్థలకు సెబీ గుర్తింపు ఉందో లేదో సరిచూసుకోవాలని సూచించారు. దర్యాప్తు సంస్థల పేరుతో వచ్చే వీడియో కాల్స్?కు భయపడాల్సిన అవసరం వ్యవస్థలోనూ లేదని స్పష్టం చేశారు. వీటితో పాటు వ్యక్తిగత బ్యాంకు ఖాతాలను ఇతరులకు వాడటానికి ఇచ్చి అక్రమాలకు సహకరిస్తే, వారిని కూడా నేరస్థులుగానే పరిగణించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బీఆర్ఎస్‌లో జీవన్ రెడ్డి ఒక్క రోజు మాత్రమే వీఐపీ

హైదరాబాద్, ఏప్రిల్ 20: మాజీ మంత్రి హరీశ్ రావు ఢిల్లీ టూర్‌పై ఎంపీ చామల కిరణ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలో ముసలం మొదలైందన్నారు. జీవన్ రెడ్డి పార్టీలో చేరడం బీఆర్ఎస్ నేతలకు ఇష్టం లేదన్నారు. జీవన్ రెడ్డిని ఎప్పుడూ హరీశ్ రావు పార్టీలోకి ఆహ్వానించలేదని తెలిపారు. జీవన్ రెడ్డి ఇంటికి కేటీఆర్ వెళ్లినప్పుడు హరీశ్ వెళ్లలేదని అన్నారు. రెండవ సారి జగిత్యాలకు వెళ్లినప్పుడు కేటీఆర్.. హరీశ్ రావు ఇంటికి వెళ్లి బ్రతిమిలాడి తీసుకువెళ్లారంటూ వ్యాఖ్యలు చేశారు.కేసీఆర్ ఇంటికి జీవన్ రెడ్డి వచ్చినప్పుడు కూడా హరీశ్ రావు వెళ్లలేదని ఎంపీ తెలిపారు. కవిత బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి కొత్త పార్టీ పెట్టుకున్నారని



అన్నారు. కేసీఆర్ సంవత్సరం తర్వాత ఫామ్‌హౌస్ నుంచి బయటకు వస్తుంటే హరీశ్ రావు ఢిల్లీ వెళ్లారంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ భవిష్యత్తు అంధకారంలో ఉందన్నారు. హరీశ్ రావు ఢిల్లీలో ఎవరిని కలిసి మాట్లాడారు అనేది త్వరలో బయటకు వస్తుందన్నారు. హరీశ్ భవిషత్తు ప్రణాళికలు ఏంటి అనేది ప్రజలకు తెలుసన్నారు.

# తెలంగాణలో పెరగనున్న భూముల ధరలు.



హైదరాబాద్: తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగానికి ఊపునిచ్చేలా రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకునేందుకు రెడీ అయింది. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ భూములు, నివాస స్థలాల మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది. వచ్చే నెలలో లేదా జూన్ నుంచి ఈ పెరిగిన ధరలు అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూముల విలువను సవరించడం ఇదే తొలిసారి కావడంతో రియల్ ఎస్టేట్ రంగంలో ఈ అంశం హాట్ టాపిక్‌గా మారింది.ప్రభుత్వ ప్రతిపాదనల ప్రకారం.. వ్యవసాయ భూముల మార్కెట్ విలువ గరిష్టంగా రెండు నుంచి మూడు రెట్లు పెరగనుంది. ప్రస్తుతం ఎకరాకు రూ. 6 లక్షలుగా ఉన్న విలువ రూ. 12 లక్షల నుంచి రూ. 18 లక్షల వరకు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా నగర శివార్లలోని కోర్ అర్బన్ ప్రాంతాల్లో మార్కెట్ విలువ బహిరంగ మార్కెట్ రేట్ల కంటే చాలా తక్కువగా ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఎకరా విలువ ప్రభుత్వ లెక్కల్లో రూ. 20 లక్షలు ఉంటే.. బయట రూ. 10 కోట్ల నుంచి రూ. 20 కోట్లు పలుకుతోంది. ఇలాంటి చోట్ల మార్కెట్ విలువను ఏకంగా 300 శాతానికి పైగా పెంచి అసమానతలను తగ్గించాలని సర్కార్ భావిస్తోంది.ఔటర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రీజినల్ రింగ్ రోడ్, ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టుల వల్ల ఈ ప్రాంతాల్లో భూములకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. దీనికి అనుగుణంగానే ఇక్కడి ఓపెన్ ప్లాట్లు, నివాస స్థలాల ధరలను 2 నుంచి 3 రెట్లు పెంచనున్నారు. అలాగే అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్ల విలువను కూడా స్వల్పంగా పెంచనున్నారు. ప్రస్తుతం ఎస్ఎఫ్‌టీకి రూ. 2,200 ఉన్న ధరను రూ. 2,800 కు పెంచే అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో రిజిస్ట్రేషన్ ఖర్చులు పెరిగినప్పటికీ.. బ్లాక్ మనీ లావాదేవీలు తగ్గి పారదర్శకత పెరుగుతుందని భావిస్తున్నారు.

# పేదలకు సేవ చేయడంలో దూసుకెళ్తున్న గంగారం సెక్టార్ అంగన్వాడీలు”

**చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పుతూ సంరక్షణ”**

**కూలీ పనులకు వెళ్ళేచోవరకు తల్లిలా మా బిడ్డలను సాకుతున్నారు”**

**పర్యవేక్షణలో అలసత్వం అంటే తెలియని సూపర్ వైజర్”**

**సత్తుపల్లి,ఆర్**



**సి,ఏప్రియల్20(తెలుగుగళం)న్యూస్:** గ్రామీణ ప్రాంతంలో పేదలకు సేవ చేయడంలో సత్తుపల్లి మండల పరిధిలోని 24 అంగన్వాడీ కేంద్రాలతో గల గంగారం సెక్టార్ లో అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ దూసుకెళు తున్నారు.సోమవారం గంగారం సెక్టార్ లో గల అంగన్వాడీ కేంద్రాలను తెలుగుగళం తెలుగు జాతీయ దినపత్రిక ప్రతినిధి మల్లూరు చంద్రశేఖర్ పరిశీలించారు.పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి.కేంద్రాలలో పదుల సంఖ్యలో చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పుతూ పౌష్టికాహారం పెడుతూ ఆటలతో మాటలతో కూడిన కబుర్లు చెప్పుకుంటూ అంగన్వాడీ కేంద్రాలకు చిన్నారులు వచ్చేలా చేస్తున్న కృషి అమోఘంగా అగుపించింది. గర్భిణీ స్త్రీలకు





ఆరోగ్య సూచనలు చేస్తూ పౌష్టికాహారం అందిస్తూ పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ నార్మల్ డెలివరీలు అవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్న పరిస్థితి వెలుగులోకి వచ్చింది.రోజు కూలీ పనులకు వెళ్లి పొట్ట వెల్లధీసుకుంటున్న శ్రామికులు మాట్లాడుతూ మేము పనులకు వెళ్లొచ్చేవరకు మా బిడ్డలను కాపాడుతూ సమయానికి భోజనం పెడుతూ వారి మల మూత్రాలను శుభ్రం చేస్తూ తల్లిలా మా బిడ్డలను అంగన్వాడీలు సాకుతున్నారని బలా భేష్ అని గళం ఎదుట తెలిపారు.ప్రతి రోజు పర్యవేక్షణలో అలసత్వం అంటూ లేకుండా సూపర్ వైజర్ ఇజ్జిగాని గంగాజలం విధులు నిర్వహిస్తూ లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ ప్రజలలో సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తూ,ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలపై అవగాహన కల్పిస్తున్నారు.దానికి తోడు ప్రాజెక్ట్ సిడిపిఓ కూడా నిరంతరం అందుబాటులో ఉంటూ కేంద్రాల వద్దకు నేరుగా వెళ్లి తనదైన శైలిలో పర్యవేక్షణ చేస్తూ ముందుకు వెళు తున్నారు.టీచర్ లు,ఆయాలు కేంద్ర వద్ద ఉండి లొకేషన్ ఫోటోలు డిపార్ట్మెంట్ యాప్ లో పొందు పరచడంలో,ఫ్రీ స్కూల్ పిల్లల ఫోటోలు రోజువారీ విధులలో భాగంగా యాప్ లో పొందుపరచడంలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తూ జిల్లా అధికారులవద్ద శభాష్ అని మెప్పు పొందిన దాఖలాలు ఉన్నాయి.

అంతే కాకుండా కొసమెరుపు ఏమిటంటే ఈ సెక్టార్ లో ఎనిమిది అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాలలో ఉన్న పరిస్థితి అగుపించింది.ప్రభుత్వం చొరవ చూపి స్వంత అంగన్వాడీ భవనాలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.వేసవి కాలంలో చిన్నారులకు వడదెబ్బ,డయేరియా లాంటి సీజనల్ వ్యాధులు రాకుండా ఉండే దానికి కేంద్రాలలో ఫ్యాన్ లు, కూలర్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.స్వంత భవనాలకు మరమత్తులు చేయడానికి ప్రభుత్వం నిధులు కేటాయించి ఐసీడీఎస్ ను బలోపేతం చేయాలని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

# జగన్‌వి క్రిమినల్ రాజకీయాలు.. మంత్రి నిమ్మల ధ్వజం




**అమరావతి, ఏప్రిల్ 20 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాము తన గుడ్లను తానే తిన్నట్లుగా జగన్ వ్యవహారం ఉందని విమర్శిం చారు. తన ధనదాహం, అధికారదా హానికి ఎవరు అడ్డొచ్చినా తల్లైనా, చెల్లైనా, బాబాయ్ అయినా ఎవరైనా ఒకటేనని ఎద్దేవా చేశారు. ఈరోజు(సోమవారం) అమరావతి వేదికగా మీడియాతో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడారు. జగన్ క్రిమినల్ రాజకీయాలు చేస్తున్నారనే విషయాన్ని.. వైసీపీ కార్యకర్తలు ఇప్పటికైనా ఆలోచించాలని అన్నారు. పెద్ద దస్తగిరి హత్య, బాబాయ్ హత్య, జగన్ కారు చక్రాల కింద నలిగిన కార్యకర్త ఇలా ఎన్నో ఉదాహరణలు జగన్ నైజాన్ని బహిర్గతం చేస్తున్నాయని తెలిపారు. జగన్ సన్నిహితుడు నిత్యానంద రెడ్డి సొంత పార్టీకి చెందిన దస్తగిరిని హత్య చేయటం జగన్ స్వార్థాన్ని తెలుపుతోందన్నారు. తాడేపల్లిలో తనకున్న అనుబంధంలో భాగంగానే దస్తగిరి హత్య జరిగిందని ఆరోపించారు. హింసా రాజకీ యాలు నడిపే వారికి రాష్ట్రంలో చోటు లేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు విజ్ఞతతో ఆలో చించి. వైసీపీకి ఏపీలో చోటు లేకుండా చేయా లని మంత్రి రామానాయుడు సూచించారు.

# తెలుగునాట కొత్త ట్రెండ్‌కు భువనేశ్వరి శ్రీకారం.. ఒక మెట్టు ఎక్కేసిన నారా ఫ్యామిలీ..

**అమరావతి:** నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా ప్రధాని మోదీ, ప్రతిపక్ష నేత జగన్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహా దేశవ్యాప్తంగా ప్రముఖులు ఆయనకు బర్త్ డే విషెస్ చెబుతున్నారు. ఇక టీడీపీ కార్యకర్తలైతే.. తమ అభిమాన నేత పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. చంద్రబాబు నాయుడి జన్మదినం సందర్భంగా.. ఆయన సతీమణి నారా భువనేశ్వరి అన్న క్యాంటీన్లకు రూ.76 లక్షలు విరాళంగా ఇచ్చారు. చంద్రబాబు 76వ పుట్టిన రోజుకు గుర్తుగా ఆమె ఈ మొత్తాన్ని విరాళం ఇచ్చారు.చంద్రబాబు నాయుడు మనవడు, లోకేశ్-బ్రాహ్మణి దంపతుల ఏకైక కుమారుడు దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా నారా ఫ్యామిలీ తిరుమలలో అన్నదానం కోసం ఏటా రూ.44 లక్షలు విరాళంగా ఇస్తున్న సంగతి తెలిసిందే. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఒక రోజు ఉదయం అల్పాహారంతోపాటు మధ్యాహ్నం, రాత్రి భోజనం అందించడానికి ఈ మొత్తం




సరిపోతుంది. అందుకే నారా కుటుంబ సభ్యులు దేవాన్ష్ బర్త్ డే సందర్భంగా ఏటా ఈ మొత్తాన్ని టీటీడీకి విరాళం ఇస్తుంటారు. అంతేకాదు దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా తప్పకుండా తిరుమల శ్రీవారిని దర్శించుకోవడాన్ని ఈ కుటుంబం ఆనవాయితీగా పెట్టుకుంది.ఇప్పుడు చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా అన్నా క్యాంటీన్లకు భువనేశ్వరి విరాళం ఇవ్వడం ద్వారా.. తెలుగునాట కొత్త సంప్రదాయానికి ఆమె తెర తీశారు. ఇప్పటి వరకూ నేతల పుట్టిన రోజు సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు మాత్రమే అన్నదానం, రక్తదానం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే కుటుంబ సభ్యులు సైతం విరాళం ఇచ్చే కొత్త ఒరవడికి భువనేశ్వరి శ్రీకారం చుట్టారు.తెలుగు రాష్ట్రాల్లో ఓ రాజకీయ నాయకుడి పుట్టిన రోజు సందర్భంగా సదరు నేత కుటుంబ సభ్యులు పెద్ద మొత్తంలో విరాళం ఇవ్వడం, అది కూడా పేదల ఆకలి తీర్చడం కోసం కావడం బహుశా ఇదే తొలిసారి కావచ్చు. అలాగనీ మిగతా నాయకుల కుటుంబ సభ్యులు ఏమీ ఇవ్వడం లేదని చెప్పలేం. బయటకు చెప్పుకోకుండా.. ఎంతో మందికి వారు సాయం చేస్తుండొచ్చు. కానీ భువనేశ్వరి బాహాటంగా విరాళం ప్రకటించడం.. చంద్రబాబుతో కలిసి స్వయంగా అన్నా క్యాంటీన్లో అల్పాహారం వడ్డించి.. తాము కూడా వారితో కలిసి తినడం ద్వారా అన్నదానం విషయమై అందరూ ఆలోచించేలా చేయగలిగారు.అందుకే చంద్రబాబు నాయుడు సైతం అన్నదానం విషయంలో తన భార్య భువనేశ్వరిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు తమ శక్తి మేర అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఇది ఒక ప్రజా ఉద్యమంలా మారాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఏ వ్యక్తీ ఆకలితో బాధపడే పరిస్థితి రావొద్దన్నారు. భువనేశ్వరి చొరవ, చంద్రబాబు పిలుపుతో ఏపీలోని నేతలు తమ ఆత్మీయుల పుట్టిన రోజు సందర్భంగా అన్నదానానికి ముందుకొచ్చే వీలుంది.

# 'గొప్ప అవకాశాన్ని కోల్పోయారు.. ఏపీ సహా దక్షిణాది రాష్ట్రాలకు పెద్ద నష్టం జరిగింది:

**అమరావతి** :2029 నుంచి చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. మూడింట రెండొంతుల మెజారిటీ రాకపోవడంతో బిల్లు వీగిపోయిన సంగతి తెలిసిందే. ఈ బిల్లు లోక్‌సభలో వీగిపోవడంపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి స్పందించారు. ఈ బిల్లును వ్యతిరేకించి ప్రతిపక్షాలు చాలా పెద్ద తప్పు చేశాయని.. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని చెప్పుకొచ్చారు.'131వ రాజ్యాంగ సవరణ బిల్లును వ్యతిరేకించడం వల్ల నష్టం జరిగింది. భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన ప్రస్తుతం జరుగుతున్న జనాభా లెక్కల ఆధారంగా ఉంటుంది. దీనివల్ల ఆంధ్రప్రదేశ్ సహా దక్షిణ భారతంలోని రాష్ట్రాల సీట్ల వాటా గణనీయంగా తగ్గుతుంది. ఈ బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్ నేతృత్వంలోని "ఇండియా గ్రూప్" పార్టీలు తమ గొయ్యిని తామే తవ్వుకోవడమే కాకుండా.. దక్షిణ భారతదేశానికి పూడ్చలేని నష్టాన్ని మిగిల్చారు.



దక్షిణాది రాష్ట్రాలకు జరిగే నష్టాన్ని నివారించే ఒక గొప్ప అవకాశాన్ని కోల్పోయారు' అంటూ విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.'అలాగే131వ రాజ్యాంగ సవరణ బిల్లువిషయంలో కాంగ్రెస్ నేతల ప్రసంగాలు వాస్తవాలు కాదు, కేవలం ఊహాగానాలు, 'ఒకవేళ ఇలా జరిగితే?' అనే అంచనాలపై ఉన్నాయి. లోక్‌సభలో ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత వాటా (లోక్‌సభ సీట్లు) న్యాయబద్ధంగా ఉంటే, ఈఅంచనాలపై ఉన్నాయి. లోక్‌సభలో పెరుగుదల కూడా న్యాయంగానే ఉంటుంది. మన వాటా ఇప్పటికీ 4.6% కంటే పైనే ఉంటుంది. దక్షిణ భారత రాష్ట్రాల వాటా 23.76% నుంచి 23.87%కి పెరిగి ఉండేది. ఈ బిల్లును తిరస్కరించడం వల్ల కచ్చితంగా ఎవరికి ప్రయోజనం చేకూరుతుందో ఇప్పటికీ తెలియడం లేదు' అంటూ మరో ట్వీట్ చేశారు.కేంద్రం 2029 నుంచి చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా 131వ రాజ్యాంగ సవరణ బిల్లును శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అయితే ఈ బిల్లుకు అవసరమైన మెజార్టీ రాకపోవడంతో బిల్లు వీగిపోయింది. శుక్రవారం లోక్‌సభలో ఓటింగ్ ప్రక్రియ నిర్వహించగా.. మొత్తం 528 మంది సభ్యుల్లో బిల్లుకు అనుకూలంగా 298 మంది ఓటు వేయగా, వ్యతిరేకంగా 230 మంది ఓటేశారు. మూడింట రెండొంతుల మెజార్టీ రాకపోవడంతో బిల్లు వీగిపోయినట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించిన సంగతి తెలిసిందే.

# మరో 100 జన్మలైనా అమరావతి పూర్తికాదు

**అమరావతి :**రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్ళు పూర్తవుతున్నా ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధాని లేకపోవడాని కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే కారణమని అంబటి రాంబాబు విమర్శించారు. రాజధాని నిర్మాణం పేరుతో కేవలం అవినీతి, కమీషన్ల కోసమే అమరావతిని వాడుకుంటు న్నారని అంబటి ఆరోపించారు. కేంద్రం నిధులిచ్చినా శాశ్వత భవనాలు కట్టకుం డా, తాత్కాలిక కట్టడాలతో కాలక్షేపం చేశారని మండిపడ్డారు.అమరావతి అనేది ఎప్పటికీ పూర్తికాని ఒక అంతులేని కథ అని రాంబాబు అన్నారు. ఈ జన్మలోనే కాదు, మరో 100 జన్మలెత్తినా అమరావతి పూర్తి కాదని ఎద్దేవా చేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు



'మూడు రాజధానుల' ద్వారా అభివృద్ధిని వికేంద్రీకరించాలని చూస్తే.. చంద్రబాబు వ్యవస్థలను అడ్డం పెట్టుకుని అడ్డుకున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం అమ రావతి అంశాన్ని నాన్చుతున్నారని దుయ్యబట్టారు.

# అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని నడిపించే విజనరీ లీడర్ చంద్రబాబు


**నంద్యాల, ఏప్రిల్ 20 :** ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు సమపాళ్లలో అందించేందుకు సీఎం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని ఏపీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వ్యాఖ్యానించారు. జగన్ హయాంలో అనాథగా మారిన ఏపీని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు తిరిగి గాడిలో పెట్టారని పేర్కొన్నారు. (సోమవారం) బనగాన పల్లెలోని మంత్రి క్యాంపు కార్యాలయం లో చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, బనగానపల్లెలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడారు.భగవంతుడు చంద్రబాబుకు ఆయురారోగ్యాలు అందించి, భవిష్యత్తులో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపే శక్తిని ఇవ్వాలని బీసీ జనార్దన్ రెడ్డి కోరుకున్నారు. బనగానపల్లె నియోజకవర్గ ప్రజలు, రాష్ట్ర ప్రజల తరఫున చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో పటిష్ఠమైన వ్యవస్థ ఏర్పడాలన్న, రాష్ట్రం



అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్న చంద్రబాబు వంటి దృఢమైన నేతతోనే సాధ్యమని ఉద్ఘాటించారు. పేదల అభ్యున్నతి – సంక్షేమం కోసం నిరంతరం చంద్రబాబు పరితపిస్తున్నారని పేర్కొన్నారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని చెప్పిన దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ ఆశయాలను చంద్రబాబు ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. నవ్యాంధ్ర అభివృద్ధి, పేదల అభ్యున్నతి కోసం సీఎం సేవలను ఉపయోగిం చుకుంటామని అన్నారు. భవిష్యత్తులో టెక్నాలజీ ఏవిధంగా మార్పు చెందుతుందో.. ముందే ఊహించగల విజనరీ లీడర్ చంద్రబాబు అని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

# ఏపీ వ్యాప్తంగా ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు

**అమరావతి, ఏప్రిల్ 20:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడ 76వ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సంబరాలు చేసుకుంటున్నారు. కేక్ కటింగ్, అన్నదానం, రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా కూడా సీఎంకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో టీడీపీ శ్రేణులు వివిధ సేవా కార్యక్రమాలు, సంబరాలతో చంద్రబాబు జన్మదినాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. అమరావతి: టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వర్ల రామయ్య, టీడీ జనార్ధన్ కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం పుట్టినరోజు వేడుకల్లో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు 76 కేజీల కేక్ కట్ చేశారు. సీఎం చంద్రబాబుకు బర్త్డే విషెస్ తెలియజేస్తూ రెండు ప్రత్యేక పాటలను ఆవిష్కరించారు.అనంతపురం: చంద్రబాబు జన్మదినం సందర్భంగా అనంతపురంలో సంబరాలు అంబరాన్నంటాయి. టీడీపీ కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ షరీఫ్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్.. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయానికి టీడీపీ నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సంబరాలు చేసుకున్నారు. సీఎం పుట్టిన రోజు సందర్భంగా కళ్యాణదుర్గంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.. రక్త దానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు. మెగా రక్తదాన శిబిరానికి వేలాదిగా టీడీపీ అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఇప్పటికే ఐదు వేల మందికి పైగా రక్తదానం చేశారు. మెగా రక్తదాన శిబిరంలో ఎన్టీఆర్ ట్రస్ట్, రెడ్ క్రాస్‌తో పాటు పలు జిల్లాలకు చెందిన స్వచ్ఛంద రక్తదాన సంస్థలు పాల్గొన్నాయి.నెల్లూరు: ఆత్మకూరులో మంత్రి ఆనం రామనారాయణ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఏఎంసీ ప్రాంతంలో ఆనం భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. జిల్లా నలుమూలల నుంచి కూటమి పార్టీల నేతలు, శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చంద్రబాబు ఆయురారోగ్యాలతో ఉండాలని మంత్రి ఆనం కుటుంబసభ్యులు మహాయజ్ఞం నిర్వహించారు. పది వేల మంది మహిళలకు చీరలు, కుట్టు మిషన్ల పంపిణీకి ఏర్పాట్లు చేశారు.శ్రీ సత్య సాయి జిల్లా: కదిరిలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా కదిరిలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో టీడీపీ నేతలు ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో జీవించాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, టీడీపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూటమి నేతలు ఆలయంలో కొబ్బరికాయలు కొట్టారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆర్థిక విధ్వంసం, అరాచకం నుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నేత ముఖ్యమంత్రి చంద్రబాబు అని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. భారతదేశ రాజకీయాలు చంద్రబాబు చుట్టూ తిరుగుతున్న పరిస్థితి ఉందన్నారు. తెలుగుజాతి రాజకీయాలలో చంద్రబాబు ఒక చరిత్ర అని చెప్పుకొచ్చారు. నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి ఆయురా రోగ్యాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆకాంక్షించారు.చిత్తూరు: సీఎం చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో సీబీఎన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుప్పం ప్రజల దాహార్తి తీర్చిన అపర భగీరథుడు చంద్రబాబు చిత్ర పటానికి మూడువందల బిందెల కృష్ణా జలాలతో మహిళలు అభిషేకం చేశారు. వంద ట్రాక్టర్లతో సీఎం చిత్రాలతో పల్లకీలతో ఊరేగింపు, భారీ బైక్, ఈ సైకిళ్లతో ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు పేరుమీద నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. స్విమ్స్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి.. సుమారు వెయ్యిమందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. నాలుగు మండలాల్లో పేదలకు అన్న క్యాంటీన్ల ద్వారా ఉచిత భోజనం పంపిణీ చేశారు.



# చంద్రబాబు పక్కనున్న ఎన్ ఎస్కమాండర్‌కు అస్వస్థత

**విజయవాడ:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలో కమాండర్ ఉన్నట్టుండి సొమ్మసిల్లి పడిపోయారు. చంద్రబాబు తన పుట్టిన రోజు సందర్భంగా సతీమణి భువనేశ్వరితో కలిసి విజయవాడలో అన్న క్యాంటీన్‌కు వెళ్లారు.. అక్కడ అల్పాహారం స్వీకరించారు. అనంతరం బయటకు వచ్చిన మాటల్లాడుతన్న సమయంలో ఓ చీా+ కమాండర్ చంద్రబాబు పక్కనే నిలబడి ఉన్నారు. ఆయన అకస్మాత్తుగా కళ్లు తిరిగి పడిపోబోయారు.. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది కమాండర్‌ను పట్టుకుని పక్కన కూర్చోబెట్టారు. కమాండో డీహైడ్రేషన్ వల్లే కమాండర్ అస్వస్థతకు గురయ్యారు.. వెంటనే ఆయన్ను సీఎం కాన్వాయ్‌లోని అంబులెన్స్‌లో ప్రాథమిక చికిత్స అందించారు. ఆ తర్వాత ఆస్పత్రికి తరలించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా విజయవాడ పటమట అన్న క్యాంటీన్‌కు సతీమణి భువనేశ్వరితో కలిసి వెళ్లారు. చంద్రబాబు దంపతులు అన్న క్యాంటీన్‌లో పేదలకు స్వయంగా అల్పాహారం వడ్డించారు.. వారిద్దరు అక్కడే అల్పాహారం స్వీకరించారు.రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఆకలితో అలమటించకూడదని.. అందుకే ఎన్టీఆర్ తిరుమలలో ప్రవేశపెట్టిన నిత్యాన్నదానం స్ఫూర్తితో రాష్ట్రంలో



269 అన్న క్యాంటీన్ ప్రవేశ పెట్టామన్నారు చంద్రబాబు. ఆంధ్రప్రదేశ్ అంటే అన్నపూర్ణ.. అలాంటి రాష్ట్రంలో ఎవరూ ఆకలితో అలమటిం చకూడదన్నారు. పేదలకు గౌరవప్రదంగా,లైవ్ కిచెన్ ద్వారా చాలా రుచికరమైన, నాణ్యమైన పౌష్టికాహారాన్ని పేదలకు అందిస్తు న్నారన్నారు ముఖ్యమంత్రి. కేవలం రూ.5లకే మూడు పూటలా భోజనం అందిస్తున్నామని.. సామాన్య ప్రజలకు అన్న కేవలం రూ.5లకే మూడు పూటలా క్యాంటీన్లు ఎంతో ఉపయోగంగా ఉన్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 269 అన్న క్యాంటీన్లు ఉన్నాయని.. త్వరలో మరో ఐదు కూడా ప్రారంభిస్తామ న్నారు. అన్న క్యాంటీన్లకు ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా విరాళం ఇచ్చి అన్నదాన కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. రాష్ట్రంలోని పేదలను ఆదుకోవడానికి పీ4ను తీసుకొచ్చామని.. అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.చంద్రబాబుకు అన్న క్యాంటీన్ దగ్గర టీడీపీ కార్యకర్తలు, ప్రజలు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కూడా అందర్నీ ఆప్యాయంగా పలకరించారు. మరోవైపు చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా సతీమణి నారా భువనేశ్వరి భారీ విరాళాన్ని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్‌లలో ఒక్కరోజు అయ్యే ఖర్చు రూ.76 లక్షల్ని విరాళంగా అందించారు. అన్న క్యాంటీన్లలో మూడుపూటలా ఇవాళ ఉచితంగా అన్నదానం చేస్తున్నారు.మరోవైపు పుట్టిన రోజు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులు, దుర్గగుడి అర్చకులు ఆశీర్వచనం ఇచ్చారు.

# చంద్రబాబు ఎలాంటి విఘ్నాలు లేకుండా ముందుకు సాగాలి



**నెల్లూరు, ఏప్రిల్ 20:** దేశంలోనే రాజకీయంగా సీఎం చంద్రబాబు( గుర్తింపు పొందారని మంత్రి ఆనం రామనారాయణ రెడ తెలిపారు. దేశ, విదేశాలలో చంద్రబాబు జన్మదినాన్ని ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు. నేటి యువత, మహిళలకు దిశానిర్దేశం చేస్తూ అనేక విద్య, ఉపాధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నార ని చెప్పారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉమ్మడిగా ఏపీ అభివృద్ధి, సంక్షేమం కోసం పాటు పడుతున్నారన్నారు. చంద్రబాబు నిరంతరం ప్రజల కోసం తపిస్తుంటారని మంత్రి తెలిపారు. ఆయనకు ఎలాంటి విఘ్నాలు లేకుండా ముందుకు సాగాలని, ఇంకా చాలాకాలం సీఎంగా ప్రజలకు తోడుగా ఉండాలని మహాయజ్ఞం నిర్వహించామన్నారు. కూటమి పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని మంత్రి తెలిపారు.మహిళలకు డ్వాక్రా రుణాలు, కుట్టు మిషన్లు అందించామని... 200 మంది గర్భిణీ మహిళలకు శ్రీమంతాలు చేశామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం రైతుల భూములు లాక్కోవాలని చెల్లని పాసుపుస్తకాలు ఇచ్చిందని విమర్శించారు. ప్రస్తుతం రెవెన్యూ శాఖ ద్వారా పూర్తి హక్కులతో పాసుపుస్తకాలు, పొజీషన్ సర్టిఫికేట్లు పంపిణీ చేశామన్నారు.

# 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో తొలిసారి



కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన 28వ మ్యాచ్‌లో రాజస్థాన్ నిర్దేశించిన 156 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకునే క్రమంలో ఆర్చర్ నిప్పులు చెరిగాడు. ఇన్నింగ్స్ మొదటి బంతికే కోల్‌కతా ఓపెనర్ టిమ్ సీఫెర్ట్‌ను క్లీన్ బౌల్డ్ చేసి పెవిలియన్‌కు పంపాడు. ఈ వికెట్‌తో ఐపీఎల్ చరిత్రలో ఇన్నింగ్స్ తొలి బంతికే అత్యధిక వికెట్లు (5 సార్లు) తీసిన బౌలర్‌గా మొహమ్మద్ షమీ రికార్డును ఆర్చర్ సమం చేశాడు. గతంలో పృథ్వీ షా, ప్రియాంశ్ ఆర్య, ఫిల్ సాల్ట్, అభిషేక్ శర్మ వంటి మేటి ఆటగాళ్లను ఆర్చర్ ఇన్నింగ్స్ మొదటి బంతికే అవుట్ చేయడం విశేషం.హ్యాట్రిక్ ఘనత సాధించిన ఏకైక బౌలర్..ఈ సీజన్‌లో ఆర్చర్ ప్రదర్శన కేవలం గణాంకాలకే పరిమితం కాలేదు. గత పది రోజుల్లో జరిగిన మూడు వరుస మ్యాచ్‌ల్లోనూ (బెంగళూరు, హైదరాబాద్, కోల్‌కతాపై) ఇన్నింగ్స్ తొలి బంతికే వికెట్ తీసి ఐపీఎల్ చరిత్రలోనే సరికొత్త అధ్యాయాన్ని లిఖించాడు. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో మొదటి బంతికే వికెట్ పడగొట్టిన ఏకైక బౌలర్‌గా ఆర్చర్ ప్రపంచ క్రికెట్ దృష్టిని ఆకర్షించాడు. ట్రెండ్ బౌల్ట్, ఉమేష్ యాదవ్, లసిత్ మలింగ వంటి దిగ్గజాలు కూడా ఈ మైలురాయికి చేరువలో లేరు.మ్యాచ్ సాగిందిలా..ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసింది. ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ (46), యశస్వి జైస్వాల్ (39) మెరుపు ఆరంభాన్ని ఇచ్చినా, మిగిలిన బ్యాటర్లు విఫలమవ్వడంతో స్కోరు నెమ్మదించింది. కోల్‌కతా బౌలర్లలో వరుణ్ చక్రవర్తి మూడు వికెట్లతో చెలరేగగా, కార్తీక్ త్యాగి కూడా మూడు వికెట్లు తీసి కట్టడి చేశారు. అయితే, స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్‌కతాను ఆర్చర్ తన తొలి బంతి వికెట్‌తో కోలుకోలేని దెబ్బ తీశాడు.


# అభిషేక్ శర్మ వర్సెస్ వైభవ్ సూర్యవంశీ.





ప్రస్తుత సీజన్‌లో అత్యంత వేగవంతమైన అర్ధశతకాన్ని నమోదు చేసిన రికార్డు అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ ఇద్దరి పేరిట ఉంది. వీరు కేవలం 15 బంతుల్లోనే 50 పరుగులు సాధించి రికార్డు సృష్టించారు. అయితే వైభవ్ సూర్యవంశీ ఈ ఘనతను ఈ ఒక్క సీజన్‌లోనే రెండుసార్లు సాధించడం విశేషం. గణంకాలను పరిశీలిస్తే వైభవ్ సూర్యవంశీ 5 మ్యాచ్‌లలో 200 పరుగులు సాధించారు. ఆయన స్ట్రైక్ రేట్ 263.15గా ఉండటం విశేషం, ఇది ఈ సీజన్‌లో ఏ బ్యాటర్‌కైనా అత్యుత్తమం. మరోవైపు అభిషేక్ శర్మ 6 ఇన్నింగ్స్‌ల్లో 188 పరుగులు చేశాడు.వైభవ్ ఎందుకు ప్రమాదకరం? కోచ్ వివరణ.వైభవ్ సూర్యవంశీ కోచ్ మనీష్ ఓజా ప్రకారం, అభిషేక్ శర్మతో పోలిస్తే వైభవ్ ఐదు కారణాల వల్ల బౌలర్లకు ఎక్కువ ప్రమాదకరంగా కనిపిస్తుంటాడని తెలిపాడు.అత్యంత దూకుడు: అభిషేక్ కంటే వైభవ్ సహజంగానే ఎక్కువ దూకుడుగా బ్యాటింగ్ చేస్తాడు. మొదటి బంతి నుంచే బౌలర్‌పై ఒత్తిడి పెంచడం ఆయన శైలి.షాట్ల వైవిధ్యం: వైభవ్ వద్ద అభిషేక్ కంటే ఎక్కువ రకాల షాట్లు అందుబాటులో ఉన్నాయి. మైదానం నలుమూలలా బంతిని పంపగల సామర్థ్యం ఆయనకు ఉంది.వేగవంతమైన పరుగులు: స్ట్రైక్ రేట్ పరంగా చూస్తే వైభవ్ పరుగులు తీసే వేగం బౌలర్ల లయను దెబ్బతీస్తుంది.మానసిక ఆధిపత్యం: బౌలర్ ఎవరు అన్నది పట్టించుకోకుండా వారిపై మానసిక ఆధిపత్యాన్ని ప్రదర్శించడంలో వైభవ్ ముందుంటాడు.పరిమితులు లేని బ్యాటింగ్: అభిషేక్ శర్మ బ్యాటింగ్ శైలి ఒక పరిధికి లోబడి ఉంటుందని, కానీ వైభవ్ విషయంలో బౌలర్లు ఎక్కడ బంతి వేయాలో అర్థం కాక ఇబ్బంది పడతారని కోచ్ అభిప్రాయపడ్డారు.సిక్సర్ల సునామీ..ఈ సీజన్‌లో సిక్సర్ల పరంగా కూడా వైభవ్ దూసుకుపోతున్నారు. కేవలం 5 మ్యాచ్‌లలోనే ఆయన 18 భారీ సిక్సర్లు బాదారు. సిక్సర్ల జాబితాలో ఆయన రెండో స్థానంలో ఉన్నారు. అభిషేక్ శర్మ 17 సిక్సర్లతో ఆయన వెంటే ఉన్నారు. మొత్తానికి ఈ ఇద్దరు యువ ఆటగాళ్లు భారత క్రికెట్ భవిష్యత్తుకు ఆశాకిరణాలుగా కనిపిస్తున్నారు.

# ఐపీఎల్ హిస్టరీలోనే చెత్త ఓవర్..



ముల్లాన్‌పూర్ వేదికగా పంజాబ్ కింగ్స్ తో జరిగిన ఈ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు అద్భుతమైన ప్రారంభం లభించింది. సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ ఇన్నింగ్స్ మొదటి ఓవర్‌లోనే ప్రభ్‌సిమ్రాన్ సింగ్‌ను డకౌట్‌గా వెనక్కి పంపి పంజాబ్‌ను దెబ్బతీశాడు. అయితే, లక్నో ఆనందం ఎంతో సేపు నిలవలేదు. క్రీజులోకి వచ్చిన ప్రియాంష్ ఆర్య, కూపర్ కానలీలు లక్నో బౌలర్లపై విరుచుకుపడ్డారు. మైదానం నలుమూలలా ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపిస్తూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు.మార్క్రామ్ ఓవర్‌లో పరుగుల వరద..మ్యాచ్ 13వ ఓవర్‌లో కెప్టెన్ రిషబ్ పంత్, మార్క్రామ్‌ను బౌలింగ్‌కు దించాడు. అప్పటికే సెటిల్ అయిన పంజాబ్ బ్యాటర్లు మార్క్రామ్‌ను ఏమాత్రం కనికరించలేదు. ఆస్ట్రేలియా బ్యాటర్ కూపర్ కానలీ మొదటి మూడు బంతులకు వరుసగా మూడు భారీ సిక్సర్లు బాదాడు. ఆ తర్వాత మార్క్రామ్ ఒక వైడ్ వేయగా, తదుపరి బంతికి సింగిల్ లభించింది. కానీ, చివరి రెండు బంతులకు ప్రియాంష్ ఆర్య వరుసగా రెండు సిక్సర్లు బాదడంతో ఆ ఓవర్‌లో మొత్తం 32 పరుగులు వచ్చాయి. ఇది ఐపీఎల్ చరిత్రలోనే లక్నో జట్టు తరపున నమోదైన అత్యంత దారుణమైన రికార్డు.కెప్టెన్ రిషబ్ పంత్ వ్యూహాత్మక లోపాలు.ఈ పరాభవానికి కెప్టెన్ రిషబ్ పంత్ నిర్ణయాలే కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. పంజాబ్ బ్యాటర్లు ఇద్దరూ ఎడమచేతి వాటం ఆటగాళ్లు కావడంతో ఆఫ్ బ్రేక్ బౌలర్ అయిన మార్క్రామ్‌ను ముందే రంగంలోకి దించాల్సింది. కానీ పంత్ ఏడవ ఓవర్‌లో ఆయుష్ బదోనీని తీసుకువచ్చి తప్పు చేశాడు. మార్క్రామ్ వంటి అనుభవజ్ఞుడైన ఆటగాడిని బ్యాటర్లు కుదురుకున్నాక బౌలింగ్‌కు దించడం వల్ల భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. అంతర్జాతీయ స్థాయిలో ఎంతో అనుభవం ఉన్న మార్క్రామ్, బ్యాటర్లు ఇబ్బంది పడుతున్న సమయంలో బౌలింగ్ చేసి ఉంటే ఫలితం వేరేలా ఉండేది.లక్నో జట్టులో అత్యంత ఖరీదైన ఓవర్లు.మార్క్రామ్ వేసిన ఈ 32 పరుగుల ఓవర్ లక్నో బౌలర్లలో అగ్రస్థానంలో నిలిచింది. గతంలో రవి బిష్ణోయ్ (27 పరుగులు), ఆవేష్ ఖాన్ (26 పరుగులు) వంటి బౌలర్లు ఖరీదైన ఓవర్లు వేసినప్పటికీ, మార్క్రామ్ ఆ రికార్డులన్నింటినీ చెరిపివేసి అప్రతిష్టను తన ఖాతాలో వేసుకున్నారు.

# బంగారం, షేర్లు వారసత్వంగా పొందితే మీరు ఏ పన్నులు చెల్లించాలి రూల్స్ ఏంటి



ప్రజలు తరచుగా తమ కుటుంబం నుండి నగలు, భూమి, షేర్లు, కళాకృతులు లేదా క్రిప్టోకరెన్సీని వారసత్వంగా పొందుతారా? అయితే ఈ విషయాలను తెలుసుకోవాల్సిందే. భారతదేశంలో చట్టం స్పష్టంగా ఉంది. ఆస్తిని వారసత్వంగా పొందినప్పుడు ఆదాయపు పన్ను విధించబడదు. తరువాత మీరు ఆ ఆస్తిని విక్రయించినప్పుడు లేదా మీ ఆదాయపు పన్ను రిటర్న్‌లో దానిని నివేదించాల్సిన అవసరం వచ్చినప్పుడు పన్ను నియమాలు వర్తిస్తాయి. చాలా కుటుంబాలు ఈ ముఖ్యమైన విషయాలను విస్మరిస్తాయి.

పన్ను ఎప్పుడు చెల్లించాలి?ఆస్తిని సంపాదించడం పన్ను విధించినప్పుడు దానిని అమ్మడం వల్ల మూలధన లాభాల పన్ను వస్తుందని పన్ను నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇక్కడ ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే కొనుగోలు ధర, హోల్డింగ్ వ్యవధి (ఆస్తిని కలిగి ఉన్న కాలం) మునుపటి యజమాని అంచనాల ఆధారంగా లెక్కిస్తారు. ఇది లాభం దీర్ఘకాలికమా లేదా స్వల్పకాలికమా అని నిర్ణయిస్తుంది.ఇది కూడా చదవండి: బంగారం పెరిగింది.. వెండి తగ్గింది.. తెలుగు రాష్ట్రాల్లో ధరల వివరాలు!ఎంత పన్ను వసూలు చేస్తారు?దీర్ఘకాలిక లాభాలపై సాధారణంగా 12.5% ??పన్ను విధిస్తారు. స్వల్పకాలిక లాభాలపై మీ ఆదాయపు పన్ను స్లాబ్ ప్రకారం పన్ను విధిస్తారు. దీర్ఘకాలిక లాభాల ద్వారా వచ్చే ఆదాయాన్ని రూ.10 కోట్ల వరకు ఇల్లు కొనుగోలు చేయడానికి ఉపయోగిస్తే లేదా రూ.50 లక్షల వరకు ప్రభుత్వ బాండ్లలో పెట్టుబడి పెడితే, మినహాయింపులు అందుబాటులో ఉండవచ్చు. అయితే క్రిప్టో వంటి వర్చువల్ డిజిటల్ ఆస్తులు (ఎణూ) ఫ్లాట్ 30% పన్ను రేటుతో పన్ను విధిస్తారు. ఎటువంటి మినహాయింపులు అందించవు.ఆదాయపు పన్ను రిటర్న్‌లో ఇది తప్పనిసరి:మీ మొత్తం ఆస్తులు రూ.50 లక్షలు దాటితే వాటిని మీ ఆదాయపు పన్ను రిటర్న్‌లో వెల్లడించడం తప్పనిసరి. మీ ఆస్తులు విదేశాల్లో ఉంటే, విడిగా బహిర్గతం చేయాలి. వాటిని బహిర్గతం చేయడంలో విఫలమైతే జరిమానాలు విధించవచ్చు. ప్రతి ఆస్తికి నియమాలు మారుతూ ఉంటాయి. బంగారం, నగలు, కళాకృతులకు సరైన మూల్యాంకనం, డాక్యుమెంటేషన్ అవసరం. దేశం నుండి కొన్ని కళాకృతులను తీసుకెళ్లడం చట్టవిరుద్ధం కావచ్చు. నామినీ నమోదు చేస్తే షేర్లు, మ్యూచువల్ ఫండ్‌లను బదిలీ చేయడం సులభం. నామినీ లేకుండా చట్టపరమైన ప్రక్రియ సుదీర్ఘంగా ఉంటుంది. క్రిప్టోకరెన్సీ వారసత్వంగా పొందవచ్చు. కానీ ప్రైవేట్ కీ లేదా పాస్‌వర్డ్ లేకుండా, నిధులను శాశ్వతంగా కోల్పోవచ్చు.

మీకు విదేశాల్లో ఆస్తి ఉంటే ఏమి చేయాలి?

ఆస్తి విదేశాలలో ఉంటే ఆ దేశ పన్ను నియమాలు కూడా వర్తించవచ్చు. ఖా లేదా ఖఖ వంటి దేశాలు వారసత్వ పన్ను విధిస్తాయి. ఖీజుహీూ నిబంధనల ప్రకారం, భారతదేశం నుండి ఆస్తులను విదేశాలకు బదిలీ చేయడానికి వార్షికంగా వి1 మిలియన్ పరిమితి ఉంది. నిపుణులు అన్ని ఆస్తుల పూర్తి జాబితాను తయారు చేయాలని, వివిధ దేశాలకు ప్రత్యేక వీలునామాలను సిద్ధం చేయాలని సిఫార్సు చేస్తున్నారు. డిజిటల్ ఆస్తుల గురించి సమాచారాన్ని సురక్షితమైన స్థలంలో ఉంచండి. సరళంగా చెప్పాలంటే, వారసత్వంగా వచ్చిన ఆస్తి వెంటనే పన్ను విధించరు. కానీ ముందస్తు ప్రణాళిక, నియమాల పరిజ్ఞానం చాలా ముఖ్యమైనవి

# బంగారం పెరిగింది.. వెండి తగ్గింది.. తెలుగు రాష్ట్రాల్లో ధరల వివరాలు!



ప్రతి రోజు బంగారం, వెండి ధరలు హెచ్చు తగ్గులకు లోనవుతున్నాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు పెరుగుతోంది.గత వారం రోజుల నుంచి బంగారం ధరలు స్పష్టమైన దిశలో కదలకుండా పైకీ కిందకీ మారుతున్నట్టు స్పష్టమవుతోంది. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, ద్రవ్యోల్బణం, కేంద్ర బ్యాంకుల విధానాలు వంటి అంశాలు బంగారం ధరలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతున్నాయి. అదేవిధంగా స్థానికంగా పెళ్లిళ్లు, పండుగల సమయం దగ్గరపడుతున్న కొద్దీ డిమాండ్ పెరగడం ధరల పెరుగుదలకు కారణమవుతోంది. తాజాగా ఫిబ్రవరి 28న దేశంలోని బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి. దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,61,580 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,48,110 వద్ద ట్రేడవుతోంది.ప్రధాన నగరాల్లో ధరల వివరాలు:హైదరాబ1,61,580 ఉండగా, 22 ాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,61,580 ఉండగా, 22 క్యారెట్ల పది గ్రాముఉల బంగారం ధర రూ.1,48,110 ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,61710 ఉండగా, 22 క్యారెట్ల పది గ్రాముఉల బంగారం ధర రూ.1,48,240 ఉంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,61,580 ఉండగా, 22 క్యారెట్ల పది గ్రాముఉల బంగారం ధర రూ.1,48,110 ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,62,540 ఉండగా, 22 క్యారెట్ల పది గ్రాముఉల బంగారం ధర రూ.1,48,990 ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,61,580 ఉండగా, 22 క్యారెట్ల పది గ్రాముఉల బంగారం ధర రూ.1,48,110 ఉంది.ఇక వెండి విషయానికొస్తే ఇక్కడ ధర స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. కిలో వెండి ధర రూ.2,84,900 ఉండగా, హైదరాబాద్‌లో కాస్త ఎక్కువగా ఉంది. ఇక్కడ కిలోకు రూ.2,94,900 వద్ద ట్రేడవుతోంది.అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం, డాలర్ మారకం విలువ, అలాగే పెళ్లి సీజన్ ప్రారంభం వంటి కారణాలు ఈ పెరుగుదలకు దోహదపడ్డాయని బంగారం వ్యాపారులు చెబుతున్నారు.

# బ్యాంక్ అకౌంట్ ఉన్నవాళ్లకు గుడ్ న్యూస్.. ఆర్బీఐ కీలక ఆదేశాలు.. ఇక ఆ బాధ ఉండ





డిజిటల్ బ్యాంకింగ్ యుగంలో మన చేతిలో మొబైల్ ఉంటే చాలు.. బ్యాంకింగ్ పనులన్నీ చిటికెలో పూర్తవుతాయి. అయితే ఈ సౌలభ్యంతో పాటు కొన్ని ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయి. ముఖ్యంగా బ్యాంక్ యాప్‌లు, వెబ్‌సైట్ల రూపకల్పనలో వినియోగదారులను తప్పుదారి పట్టించే డార్క్ ప్యాటర్న్‌ పట్ల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి మోసపూరిత విధానాలకు స్వస్తి పలకాలని బ్యాంకులకు గడువు విధించింది.ఏమిటీ డార్క్ ప్యాటర్న్‌బ్యాంకింగ్ సేవలను వాడుకునేటప్పుడు మనకు తెలియకుండానే అదనపు ఛార్జీలు పడటం, అవసరం లేని ఇన్సూరెన్స్ లేదా సర్వీసులను పదేపదే పాప్ అప్‌ల ద్వారా చూపించడం, క్లిష్టమైన నిబంధనలతో గందరగోళానికి గురిచేయడం వంటి వాటిని డార్క్ ప్యాటర్న్ అంటారు. ఇవి వినియోగదారులను తప్పుదోవ పట్టించి, డబ్బులు ఖర్చు పెట్టేలా చేస్తాయి.ఆర్‌బీఐ కీలక ఆదేశాలు.. 2026 జూలై డెడ్ లైన్‌వినియోగదారుల ప్రయోజనాలను రక్షించడానికి ఆర్‌బీఐ రెస్పాన్సిబుల్ బిజినెస్ కండక్ట్ అమెండ్మెంట్ డైరెక్షన్ 2026 ముసాయిదా మార్గదర్శకాలను విడుదల చేసింది.బ్యాంకులు తమ వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌లలో ఉన్న అన్ని రకాల డార్క్ ప్యాటర్న్‌ను 2026 జూలై నాటికి పూర్తిగా తొలగించాలి.ఆర్థిక ఉత్పత్తులను ప్రచారం చేసేటప్పుడు వినియోగదారులను తప్పుదారి పట్టించే ప్రకటనలు చేయకూడదు. ఏదైనా కొత్త సేవను అందించే ముందు లేదా అదనపు ఛార్జీ విధించే ముందు వినియోగదారుడి నుండి స్పష్టమైన అనుమతి తీసుకోవడం తప్పనిసరి.వినియోగదారులకు కలిగే లాభాలు:తాము తీసుకునే సేవలు, వాటి ఛార్జీల గురించి పూర్తి అవగాహన ఏర్పడుతుంది.తెలియకుండా జరిగే లావాదేవీలు ఆగిపోతాయి.పారదర్శకమైన విధానాల వల్ల బ్యాంకింగ్ వ్యవస్థపై కస్టమర్ల విశ్వాసం పెరుగుతుంది.ఈ నిర్ణయం డిజిటల్ బ్యాంకింగ్‌ను మరింత సురక్షితంగా, బాధ్యతాయుతంగా మార్చనుంది. వినియోగదారులు కూడా బ్యాంకింగ్ యాప్‌లను ఉపయోగించేటప్పుడు నిబంధనలను జాగ్రత్తగా చదవడం మంచిది.

# నా ఉద్దేశ్యం అది కాదు.. అలాంటి కంటెంట్ ఉండదు..



తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ అనన్య నాగళ్ళ. మల్లేశం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఆమె.. వకీల్ సాబ్ మూవీతో గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పుడు బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరిస్తుంది. అయితే ప్రస్తుతం ఈ అమ్మడు సోషల్ మీడియాలో ఒక చర్చనీయాంశంగా మారారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె ప్రారంభించిన 'సబ్‌స్క్రిప్షన్' ఫీచర్‌పై కొందరు నెటిజన్లు తప్పుగా అర్థం చేసుకుని విమర్శలు చేయడంతో, ఆమె ఈ విషయంపై ఘాటుగా స్పందించారు. సాధారణంగా సెలబ్రిటీలు తమ అభిమానులతో మరింత సన్నిహితంగా ఉండటానికి, ఎక్స్‌క్లూజివ్ కంటెంట్‌ను పంచుకోవడానికి ఇన్‌స్టాగ్రామ్ సబ్‌స్క్రిప్షన్ ఫీచర్‌ను వాడుతుంటారు. అనన్య కూడా ఇటీవల ఈ ఫీచర్‌ను ఎనేబుల్ చేశారు.ఇదివరకు ఇదే వివాదంపై విష్ణుప్రియపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఇక అనన్య కూడా డబ్బులు చెల్లించి చూసే ఈ కంటెంట్‌లో ఆమె 'అడల్ట్' లేదా 'బూతు' కంటెంట్ పోస్ట్ చేస్తోందని కొందరు సోషల్ మీడియాలో ప్రచారం మొదలుపెట్టారు. ఈ ఆరోపణలను అనన్య నాగళ్ళ తీవ్రంగా ఖండించారు. తాను సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌లో పోస్ట్ చేస్తున్నది కేవలం భక్తికి సంబంధించిన కంటెంట్ అని ఆమె స్పష్టం చేశారు. "నేను నా పర్సనల్ లైఫ్ విశేషాలతో పాటు, నాకు ఇష్టమైన ఆధ్యాత్మిక విషయాలను, దేవాలయాల సందర్శన వీడియోలను అక్కడ పంచుకుంటున్నాను. అందులో ఎలాంటి అశ్లీలత లేదు. కేవలం భక్తి కంటెంట్ మాత్రమే ఉంది" అని ఆమె తెలిపారు.డబ్బులు తీసుకుని ఇలాంటి కంటెంట్ పెట్టడం ఏంటని ప్రశ్నించే వారికి సమాధానమిస్తూ.. ఇది ప్లాట్‌ఫామ్ కల్పించిన సౌకర్యమని, తన ప్రైవేట్ స్పేస్‌ను గౌరవించే అభిమానుల కోసం మాత్రమే దీనిని ఉద్దేశించినట్లు పేర్కొన్నారు. తప్పుడు ప్రచారాలు చేసే ముందు నిజానిజాలు తెలుసుకోవాలని ఆమె సూచించారు.

## ఒక హీరోతో పెళ్లి.. మరొక హీరోతో ఎఫైర్..



యంగ్ హీరోలు, హీరోయిన్ చాలా మంది పెళ్లి పీటలెక్కారు. కొంతమంది మాత్రం ఇంకా సింగిల్ గానే ఉంటున్నారు. నాలుగు పదుల వయసు దాటినా కూడా ఇప్పటికీ సింగిల్ గానే ఉంటున్నారు కొందరు భామలు. ఈ అమ్మడు మరీ రాడ్ సింగిల్ అనే చెప్పాలి ఏకంగా 52 ఏళ్ళు దాటినా కూడా ఇప్పటికే పెళ్లి మాట ఎత్తకుండా ఉంటుంది.మొన్నటివరకు ఓ యంగ్ హీరోతో యవ్వారం నడిపింది. ఇప్పుడు అతన్ని కూడా వదిలిపెట్టింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? తెలుగులో మహేష్ బాబు, పవన్ కళ్యాణ్ లాంటి స్టార్ హీరోలతో ఆడిపాడింది ఆ అమ్మడు. ఇంతకూ ఆమె ఎవరో గుర్తుపట్టారా.? చాలా ఫేమస్ ఆమె..మొన్నటివరకు ఓ యంగ్ హీరోతో యవ్వారం నడిపింది. ఇప్పుడు అతన్ని కూడా వదిలిపెట్టింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? తెలుగులో మహేష్ బాబు, పవన్ కళ్యాణ్ లాంటి స్టార్ హీరోలతో ఆడిపాడింది ఆ అమ్మడు. ఇంతకూ ఆమె ఎవరో గుర్తుపట్టారా.? చాలా ఫేమస్ ఆమె..ఆ బ్యూటీ ఎవరో కాదు బాలీవుడ్ హాట్ బ్యూటీ మలైకా అరోరా. ఈ బ్యూటీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బాలీవుడ్ లో చాలా ఫేమస్ ఈ చిన్నది. ముఖ్యంగా స్పెషల్ సాంగ్స్ కు పెట్టింది పేరు ఈ అమ్మడు. మహేష్ బాబు హీరోగా నటించిన అతిథి సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది మలైకా.. అలాగే పవన్ కళ్యాణ్ నటించిన గబ్బర్ సింగ్ సినిమాలో నూ స్పెషల్ సాంగ్ చేసింది ఈ చిన్నది.ఆ బ్యూటీ ఎవరో కాదు బాలీవుడ్ హాట్ బ్యూటీ మలైకా అరోరా. ఈ బ్యూటీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బాలీవుడ్ లో చాలా ఫేమస్ ఈ చిన్నది. ముఖ్యంగా స్పెషల్ సాంగ్స్ కు పెట్టింది పేరు ఈ కనిపించి ఆకట్టుకుంటుంది. ఇక ఈ బ్యూటీ సల్మాన్ ఖాన్ సోదరుడిని పెళ్లి చేసుకొని ఆతర్వాత అతనికి విడాకులు ఇచ్చింది. ఆతర్వాత యంగ్ హీరో అర్జున్ కపూర్ తో ప్రేమాయణం సాగించింది.బాలీవుడ్ లో ప్రస్తుతం ఈ చిన్నది పలు టీవీ షోల్లో కనిపించి ఆకట్టుకుంటుంది. ఇక ఈ బ్యూటీ సల్మాన్ ఖాన్ సోదరుడిని పెళ్లి చేసుకొని ఆతర్వాత అతనికి విడాకులు ఇచ్చింది. యంగ్ హీరో అర్జున్ కపూర్ తో ప్రేమాయణం సాగించింది.

# ఆహా ఓటీటీ 'సర్కార్' గేమ్ షోలో ఐపీఎల్ సందడి

ప్రముఖ ఓటీటీ సంస్థ ఆహా దూసుకుపోతుంది. సూపర్ హిట్ సినిమాలు, ఆకట్టుకునే వెబ్ సిరీస్ లు, అదిరిపోయే టాక్ షోలతో ఆహా అభిమానులను అలరిస్తుంది. ఇక ఐపీఎల్ సందడి, ఫన్ తో ఆహా ఓటీటీ పాపులర్ గేమ్ షో 'సర్కార్' ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతోంది. సర్కార్ గేమ్ షోలో క్రికెట్ నేపథ్య ఎపిసోడ్ లో ప్రముఖ మాజీ ఇండియన్ ప్లేయర్స్ ఎంఎస్ కే ప్రసాద్ ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కల్యాణ్ కృష్ణ, కౌశిక్ ఎన్ సీ, విద్య అతిథులుగా పాల్గొన్నారు. ఎంఎస్ కే ప్రసాద్ క్రికెట్ అనుభవాలు, ఐపీఎల్ కు ఆయన చేసిన కామెంటరీ స్టైల్ వంటి అంశాలపై మాట్లాడుతూ ఫన్నీగా ఎపిసోడ్ సాగింది.ఆ ఇద్దరు స్టార్ డైరెక్టర్లు అవమానించారు.. షూటింగ్ నుంచి ఏడ్చుకుంటూ వెళ్లా..బీసీసీఐ మాజీ చీఫ్ సెలెక్టర్ గా పనిచేసిన ఎంఎస్ కే ప్రసాద్ తన క్రికెట్ కెరీర్ లోని ఆసక్తికర విషయాలను షేర్ చేసుకున్నారు. చీఫ్ సెలెక్టర్ గా ధోని, సచిన్, విరాట్ కొహ్లీ వంటి లెజెండరీ క్రికెటర్స్ తో తనకున్న అనుబంధం, మ్యాచ్ ల సందర్భంగా మనకు తెలియని సందర్భాలను వెల్లడించారు.




## నాకు ఇష్టమైన నటుడు అతడే



దర్శకుడు హను రాఘవపూడి నటుడు జూనియర్ ఎన్టీఆర్ పై తన ప్రశంసలను కురిపించారు. జూనియర్ ఎన్టీఆర్ ను "సునామీ" వంటి నటుడు అని అన్నారు. ఆయనతో ఇప్పటివరకు సినిమా చేయకపోవడానికి ప్రధాన కారణం సరైన కథ కుదరకపోవడమేనని వెల్లడించారు. జూనియర్ ఎన్టీఆర్ తో కలిసి పనిచేయాలని తనకు చాలా ఆసక్తి ఉందని, ఆయనతో అప్పుడప్పుడూ కలుస్తూ ఉంటానని తెలిపారు. ఇప్పటివరకు కథ చర్చల దశకు రాలేదని పేర్కొన్నారు.ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ ఎంతో బిజీగా ఉన్నారని కూడా హను తెలిపారు. సీతారామం సినిమా విజయవంతమైన తర్వాత జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల్లో తమ కాంబినేషన్ పై ఆసక్తి విపరీతంగా పెరిగిందని హను రాఘవపూడి అంగీకరించారు. "హను గారు స్టేట్మెంట్లు ఇస్తాడు కానీ మా హీరోకి కథ చెప్పడండి" అని అభిమానులు తనను ప్రశ్నించినట్లు చెప్పారు. ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ ఎంతో బిజీగా ఉన్నారని కూడా హను తెలిపారు. సీతారామం సినిమా విజచారు. జూనియర్ ఎన్టీఆర్ ఒక నటుడిగా పూర్తి భిన్నమైన స్థాయిలో ఉన్నారని, ఆయన సామర్థ్యం భౌతికం లేదా స్టార్ డమ్ కు సంబంధించినది కాదని స్పష్టం చేశారు.జూనియర్ ఎన్టీఆర్ ఆయన అని ప్రశ్నించారు. పురాణం, జానపదం, యాక్షన్, వినోదం, కామెడీ వంటి అన్ని రకాల పాత్రలను చేయగలడని అన్నారు. దివంగత నటుడు ఎన్టీ హను రాఘవపూడి వెల్లడించారు. ప్రస్తుతానికి వాటిని ఇంకా ఆలోచించలేదని పేర్కొన్నారు. అద్భుతమైన సమతుల్యతతో డైలాగులను చెప్పగలిగే అతి తక్కువ మంది హీరోలలో జూనియర్ ఎన్టీఆర్ ఒకరని ప్రశంసించారు. వేటూరి కూడా జూనియర్ ఎన్టీఆర్ ఫోనెటిక్స్ బాగా పలుకుతాడని చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. తనకు జూనియర్ ఎన్టీఆర్ తో చేయాలనిపించిన కథలు, ఆలోచనలు చాలా ఉన్నాయని, అయితే అవి కేవలం ఆలోచనల దశలోనే ఉన్నాయని, పూర్తి స్క్రిప్ట్ గా మారలేదని హను రాఘవపూడి వెల్లడించారు. ప్రస్తుతానికి వాటిని ఇంకా ఆలోచించలేదని పేర్కొన్నారు.

## రెండు రోజుల్లో స్టోరీ రాసా..! కట్ చేస్తే సినిమా ఇండస్ట్రీ హిట్ కొట్టింది.



దర్శకుడు వి.వి. వినాయక్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మాస్ యాక్షన్ సినిమాలకు వినాయక్ పెట్టింది పేరు. ఆయన సినిమా వస్తుందంటే చాలు ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొంటాయి. ఒకానొక సమయంలో భారీ హిట్స్ అందుకున్న వి.వి. వినాయక్ ప్రస్తుతం సినిమాలు తగ్గించారు. చివరిగా బెల్లం కొండ సాయి శ్రీనివాస్ తో హిందీలో ఛత్రపతి సినిమాను రీమేక్ చేశారు. కానీ ఈ సినిమా అంతగా విజయం సాధించలేదు. ఇక ఇప్పుడు ఆయన తిరిగి సినిమాలు చేస్తూ బిజీ అవ్వాలని చూస్తున్నారు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న వి.వి. వినాయక్ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా జూ. ఎన్టీఆర్ తో ఆయన తెరకెక్కించిన ఆది సినిమా గురించి అనేక ఆసక్తికర, అంతగా తెలియని విషయాలను పంచుకున్నారు.ఆ ఇద్దరు స్టార్ డైరెక్టర్లు అవమానించారు.. షూటింగ్ నుంచి ఏడ్చుకుంటూ వెళ్లా..వి.వి. వినాయక్ మాట్లాడుతూ.. ఆది సినిమా ఆకస్మికంగా ప్రారంభమైంది. చెప్పాలని ఉంది సినిమా షూటింగ్ నిమిత్తం వినాయక్ తన బృందంతో కలిసి స్విట్జర్లాండ్‌కు వెళ్లారట. అక్కడ అనూహ్యంగా జూ. ఎన్టీఆర్ ను కలవడం జరిగింది. అప్పటికే వినాయక్ వద్ద వేరే కథ సిద్ధంగా ఉన్నప్పటికీ, తన స్నేహితుడు జూ. ఎన్టీఆర్ కు వినాయక్ ఒక మంచి కథ చెప్పాలని కోరాడట. తారక్ ఆ కథ వినడానికి అంగీకరించారు. అయితే, కథా చర్చల మధ్యలో తారక్ స్నేహితుడు కొడాలి నాని అనూహ్యంగా అక్కడకు వచ్చి, జూ. ఎన్టీఆర్ పక్కన నిలబడి మాకు మాస్ కథ కావాలి అని వినాయక్‌ను కోరారట. కొడాలి నాని కోరడంతో వినాయక్ కేవలం రెండు రోజుల్లోనే "ఆది" సినిమా కథను రాశారట. ఆ సమయంలో "ప్రూవ్ చేసుకోవాలనే కసి" తప్ప మరే ఇతర ఆలోచనలు లేవని వినాయక్ గుర్తు చేసుకున్నారు.ఏంటి భయ్యా.. ఈ సిరీస్ ఇలా ఉంది..!! ఓటీటీని ఊపేస్తోంది.. ఎక్కడ చూడొచ్చంటే జూ. ఎన్టీఆర్ సామర్థ్యంపై వినాయక్‌కు మొదటి నుంచి నమ్మకం ఉండేది. తారక్ మొదటి చిత్రం "నిన్ను చూడాలని" విడుదలైనప్పుడు ఆయనకు కేవలం 18 సంవత్సరాలు మాత్రమే. రామోజీరావు గారు ఈ సినిమాను థియేటర్ కు తీసుకెళ్లి చూపించారని వినాయక్ తెలిపారు. నిన్ను చూడాలని క్లైమాక్స్ సన్నివేశంలో తారక్‌ను పొడిచిన తర్వాత, ఆయన "ఏయ్!" అని మాస్‌గా అరుస్తాడు. ఆ సన్నివేశం వినాయక్‌ను బాగా ఆకట్టుకుందట. "అలాంటి మాస్ ఎమోషన్ చూసిన తర్వాత, తారక్‌తో ఒక పెద్ద సినిమా చేయవచ్చని నాకు అనిపించింది," అని వినాయక్ పేర్కొన్నారు. అప్పటికి తారక్ కేవలం "రామాయణం" లాంటి బాలనటుడి పాత్రలు మాత్రమే చేసి ఉండటంతో, యాక్షన్ హీరోగా ఆయన ఎలా ఉంటారో ఎవరికీ అంచనా అందలేదని వినాయక్ అన్నారు. జూ. ఎన్టీఆర్ "స్టూడెంట్ నెం. 1" సినిమాతో భారీ విజయం సాధించిన తర్వాత "ఆది" వచ్చింది. ఈ సినిమాతో ఆయన మాస్ యాక్షన్ హీరోగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారని వివి వినాయక్ చెప్పుకొచ్చారు.

## హీరోయిన్‌కు వేధింపులు తాగొచ్చి నడిరోడ్డు పై కారు ఆపి పిచ్చివేషాలు



సినిమా హీరోయిన్స్ కు కొన్ని సార్లు ఊహించని చేదు అనుభవాలు ఎదురవుతూ ఉంటాయి. తాజాగా బాలీవుడ్ ముద్దుగుమ్మ నిమిషా నాయర్‌కు చేదు అనుభవం ఎదురైంది. ఓ వ్యక్తి తాను ప్రయాణిస్తున్న కారును వెంబడించాడు. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసింది నిమిషా . నిమిషా నాయర్ తన స్నేహితురాలితో కలిసి ప్రయాణిస్తున్న సమయంలో, ఒక వ్యక్తి వారిని వెంబడించి వేధించాడు. ఆమె కారులో ఉన్నప్పుడు ఆ వ్యక్తి పదే పదే అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా, వారిని భయపెట్టే ప్రయత్నం చేశాడు. ఆ వ్యక్తి తగినట్టు ఉన్నాడు. మా కారు ముందు బైక్ ఆపి పిచ్చి పిచ్చిగా వాగారు. నా కారు డోరు తీయడని ప్రయతించారు. నన్ను విండో కిందికి దించామని వేధించారు అని సోషల్ మీడియాలో రాసుకొచ్చింది నిమిషా. నిమిషా నాయర్ తన స్నేహితురాలితో కలిసి ప్రయాణిస్తున్న సమయంలో, ఒక వ్యక్తి వారిని వెంబడించి వేధించాడు. ఆమె కారులో ఉన్నప్పుడు ఆ వ్యక్తి పదే పదే అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా, వారిని భయపెట్టే ప్రయత్నం చేశాడు. ఆ వ్యక్తి తగినట్టు ఉన్నాడు. మా కారు ముందు బైక్ ఆపి పిచ్చి పిచ్చిగా వాగారు. నా కారు డోరు తీయడని ప్రయతించారు. నన్ను విండో కిందికి దించామని వేధించారు అని సోషల్ మీడియాలో రాసుకొచ్చింది నిమిషా. ఈ ఊహించని సంఘటనతో నిమిషా నాయర్ భయపడి వెళ్ళిపోకుండా, నిమిషా ఆ వ్యక్తిని అక్కడికక్కడే నిలదీసింది. కారులో ఉండే నిమిషా తన ఫోన్‌తో ఆ వ్యక్తి చేస్తున్న పనిని వీడియో కారులో ఉండే నిమిషా తన ఫోన్‌తో ఆ వ్యక్తి చేస్తున్న పనిని వీడియో తీసింది. ఆ వీడియోలో సదరు వ్యక్తి తన తప్పును ఈ వేధింపుల వీడియోను ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేస్తూ, మహిళల భద్రత గురించి ఆవేదన వ్యక్తం చేసింది.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State.
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State.
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.